వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 20, జనవరి, 2023 16 పేజీలు

## కేసిఆర్ దేశానికి అవసరమని ప్రజలు భావిస్తున్నారు



మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి 2లో..

# పింఛన్ తీసుకుంటున్న భర్త మరణిస్తే.. జీవిత భాగస్వామికి ఆసరా



### 15 రోజుల్లో ప్రక్రియ పూర్తికి ఆదేశాలు ఉత్తర్వులు జారీ

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్**

ఎంతో మంది వృద్ధులు పనులకు వెళ్లే శక్తి లేక ఇళ్ల వద్దనే కాలక్షేపం చేస్తున్నారు. రామా కృష్ణా అంటూ ఉన్న దాంట్లోనే కాలం వెళ్లదీస్తున్నారు. ఆదాయ వనరులు లేని నిరుపేద వృద్ధులకు ఆసరా పెన్షన్లు కొంత మేరకు ఉపశమనం కల్పించాయి. రాష్ట్రంలో ఇప్పటికే వేలాది మంది వృద్ధులు వృద్ధాప్య పెన్షన్లు పొందుతున్నారు. ప్రభుత్వం మరికొంత మంది వృద్ధులకు ఆసరా కల్పించాలనే ఉద్దేశ్యంతో 57 సంవత్సరాలు నిండిన వారికి కూడా వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేసి నెలవారీగా చెల్లిస్తుంది. పింఛన్లు కూడా పెంచడంతో అర్హులంతా దరఖాస్తులు చేసుకున్నారు. ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయడంతో కొంత మేరకు ఆసరా కలుగుతుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం 2లో..

తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న కుటుంబ యజమాని మృతి చెందితే భార్యకు పెన్షన్ ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబానికి కొంత ఆసరా కలుగనుంది. 2023, జనవరి నెల నుండి జీవిత భాగస్వామికి ఆసరా ఫించన్ చెల్లింపు వర్తిస్తుందని సదరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్‌లు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ నుండి ఆయా మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## జిల్లా వ్యాప్తంగా కంటివెలుగుకు 3515మంది హాజరు



16లో..

జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ దశ కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం జిల్లాలోని 26క్యాంపులలో 3515మంది కంటి పరీక్షలకు హాజరైనట్లు, వారికి వైద్యపరీక్షలు నిర్వహించి రీడింగ్ గ్లాస్‌లు 720 ఇచ్చినట్లు అధిక సైట్ ఉన్న 843మందికి గ్లాస్‌లు ఆర్డర్ ఇచ్చామని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలియచేశారు. గురువారం నిర్వహించిన కంటివెలుగు క్యాంపులలో ప్రజలు ఉత్సాహంగా పరీక్షలకోసం వచ్చారని వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## జిల్లాలో రెండవ విడత కంటివెలుగు



16లో..

**పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే**

**జిల్లా వ్యాప్తంగా కంటి పరీక్షల నిర్వహణ**

భూపాలపల్లి, ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు రెండవ విడత కార్యక్రమం గురువారం ప్రారంభమైంది.

## కంటివెలుగు శిబిరం ప్రారంభించిన మంత్రి



16లో..

## మంజులకు కరోన వారియర్స్ బెస్ట్ అవార్డ్

**భీమదేవరపల్లి,ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజక వర్గ సామాజిక సేవకు రాలైన మంజులకు కరోన వారియర్స్ బెస్ట్ ఆవార్డ్ హైద్రాబాద్ గచ్చిబౌళి ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రముఖ బాలీవుడ్ సినీనటుడు సోనూ సూధ్ ఆయన చేతుల మీదుగా అందించాడు.



16లో..

# కేసిఆర్ దేశానికి అవసరమని ప్రజలు బావిస్తున్నారు

## ప్రతి ఒక్కరి సహకారంతో ఖమ్మం సభ సక్సెస్ - మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ సుభిక్ష పాలన దేశ ప్రజలందరికి అవసరమని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరాల శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం సభ సక్సెస్‌కు కారుకైలన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నేను చైసిన అనేక సభల్లో చాల్లా అద్భుతమైన సభ ఖమ్మం సభ, సభ కనీవినీ ఎరుగని రీతిలో సక్సెస్ అయిందని జాతీయ నాయకుల రాకతో బీఆర్ఎస్‌కు దేశ వ్యాప్తంగా మద్దతు లభిస్తున్నదని నిన్నటి సభను దేశ ప్రజలు ఆసక్తిగా చూశారన్నారు. దేశంలో రైతుకు న్యాయం చేసే ఏకైక నాయకుడు కేసిఆర్ అని దేశ ప్రజలు నమ్ముతున్నారన్నారు. లక్ష్యానికి మించి ఖమ్మం సభకు ప్రజలు తరలివచ్చారన్నారు. గంటల తరబడి వేచి ఉన్నారన్నారు. కేసిఆర్ ప్రసంగాన్ని చాలా జాగ్రత్తగా విన్నారన్నారు. మోడీ సవితి తల్లి ప్రేమ చూపిస్తుంటే, సీఎం కేసిఆర్ కన్న తల్లి, తండ్రిలా వ్యవహరిస్తున్నారన్నారు. నిన్నటి సభను చూసి ప్రతిపక్షాలు భయపడుతున్నాయని, వాటి వెనులో వణుకు పుడుతుందని దేశంలో కాంగ్రెస్ కనిపించకుండా పోయిందని, ప్రజలు ఈ సారి బిజెపి భరతం పట్టడం ఖాయం దేశాన్ని అందరికీ ఆమోద యోగ్యంగా పాలించే సత్తా, దమ్ము ఒక్క సీఎం కేసిఆర్‌కే ఉందన్నారు. దమ్ముంటే, అభివృద్ధి మీద కాంగ్రెస్, బిజెపిలు చర్చకు సిద్ధమా అన్నారు. మీరు దేశంలో, మీ పార్టీ పాలిత రాష్ట్రాల్లో చేసిన, మేము తెలంగాణలో చేసిన అభివృద్ధి మీద చర్చ చేద్దామా అన్నారు. మిషన్ భగీరథ మీద చర్చకు వస్తారా? గ్రామాల అభివృద్ధి మీద వస్తారా మీ ఇష్టమన్నారు. మేము దేశమంతా ఉచిత కరెంటు ఇస్తామంటే, నీకు ఎందుకు కళ్లమంటా అన్నారు. దేశంలోని దళితులకు దళితబంధు ఇస్తామంటే మీకేమి కడుపు మంటా అన్నారు. విభజన హామీలు ఏమయ్యాయన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయన్నారు. రాష్ట్రానికి ఇచ్చిన నిధులు ఎన్నన్నారు. మీరు ఎగ్గొట్టిన మా వాటా ఎంతా అన్నారు. దేశమంతా సీఎం కేసిఆర్‌ని ఆదర్శంగా తీసుకుంటే మీకెందుకి కడుపు మంటా అన్నారు. కంటి వెలుగును ఆదర్శంతా తీసుకుంటామని ఖమ్మం సభలోనే పలువురు సీఎంలు ప్రకటించారన్నారు. కేంద్రమో రైతుబంధు, మిషన్ భగీరథ వంటి తెలంగాణ పథకాలను కాపి కొట్టి అమలు చేస్తున్నాదన్నారు. ఇంతకాలం బండి సంజయ్! నీకు తలమీద వెంట్రుకలే లేవు అనుకున్నాం. కానీ, నీకు తల లోపల మెదడు కూడా లేనట్లుంది కాళ్లకు పొరలు కమ్మినట్లున్నాయి. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన, విజయవంతంగా నడుస్తున్న కంటి వెలుగులో పరీక్షలు చేయించుకో! ఉచితంగా అద్దాలు ఇస్తున్నాం. తీసుకో నీ కళ్లు, బుర్ర కాస్త పని చేస్తుందేమో చూడు అన్నారు. నిన్న క్రికెట్ మ్యాచ్‌ను తప్ప, ఖమ్మం మీటింగ్‌ని ఎవరు పట్టించుకోలేదు అంటావా అన్నారు. ఆటకు, మాటకు తేడా తెలవని రాజకీయ బచ్చావి. అంత మంది జనం వచ్చింది కనిపించలేదా అన్నారు. వచ్చిన ప్రజలు మనస్ఫూర్తిగా పాల్గొనలేదట. వాళ్లంతా నీకు చెప్పి వచ్చారా? మేమేమి బిజెపి వాళ్లం కాదు బెదిరించడానికి అన్నారు. కర్ణాటక మాజీ సీఎం రాలేదు. బిహార్ తాజా సీఎం రాలేదు. ఎవరు వస్తె నీ కేంటి రాకపోతే నీ కెందుకన్నారు. అంత ఉంటే వాళ్లను అడుగు చబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, వరంగల్ ఎంపి పసునూరి దయాకర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేష్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, నగర మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, రైతుబందు సమితి హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు ఎల్లావుల లలితాయాదవ్, జిసిసి మాజీ చైర్మన్ ధరావత్ అభిమాన్‌గాంధీనాయక్‌లు పాల్గొన్నారు.





# పింఛన్ తీసుకుంటున్న భర్త మరణిస్తే జీవిత భాగస్వామికి ఆసరా

(మొదటి పేజీ తరువాయి..)

మరో అడుగు ముందుకేసి వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న కుటుంబ యజమాని మృతి చెందితే భార్యకు పెన్షన్ ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబానికి కొంత ఆసరా కలు గనుంది. 2023, జనవరి నెల నుండి జీవిత భాగస్వామికి ఆసరా ఫించన్ చెల్లింపు వర్తిస్తుం దని సదరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్‌లు, జిల్లా గ్రామీణా భివృద్ధి శాఖ నుండి ఆయా మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. కేవలం వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న కుటుంబ యజమాని మృతి చెందితే జీవిత భాగస్వామికి మాత్రమే ఈ వెసులుబాటు కల్పించారు.

వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న కుటుంబ యజమాని మృతి చెందితే వివరాలు 15 రోజుల్లోనే పోర్టల్‌లో పంచాయతీ కార్యదర్శులు నమోదు చేయాల్సి ఉంటుంది. జీవిత భాగస్వామికి పెన్షన్ మంజూరు కావాలంటే మృతి చెందిన కుటుంబ యజమాని మరణ దృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, ధరఖాస్తు ఫారాలకు జత చేసి కార్యదర్శికి అందజేయాలి. మున్సిపాలిటీల్లో అయితే బిల్ కలెక్ట ర్‌కు ఇవ్వాల్సి ఉంటుంది. అనంతరం సదరు ధరఖాస్తు ఫారాలను జిల్లా కలెక్టర్‌ల ఆమోదానికి పంపుతారు. ఈ ప్రక్రియను 15 రోజుల్లో పూర్తిగా వించాలని ఈ ఏడాది జనవరి నుండి పూర్థి స్థాయిలో అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉండగా గతంలో రూ. 75 ఉన్న పెన్షన్ తరువాత రూ. 200లకు పెంచారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం రూ. 2016 వృద్ధాప్య పెన్షన్ చెల్లిస్తుంది. వితంతువులకు నెలకు రూ. 2016, వికలాంగులకు రూ. 3016 చెల్లిస్తున్న సంగతి తెలిసిందే. వీరితో పాటు చేనేత, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలకు కూడా ఆసరా పథకం కింద ఫించన్లను తీసుకుంటున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం ఫించన్లను కూడా పెంచుతూ వస్తుంది. కేవలం వృద్ధాప్య పెన్షన్ పొందుతూ మృతి చెందిన కుటుంబ యజమాని జీవిత భాగస్వామికి పెన్షన్ మంజూరు చేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల వెంటనే ఆసరా పెన్షన్ జీవిత భాగస్వామికి కలగనుంది.

గతంలో వితంతు పెన్షన్ పొందాలంటే జాప్యం జరిగేది. ప్రభుత్వం మంజూరు చేసినప్పుడే తీసుకోవాల్సి వచ్చేది. ప్రస్తుతం జాప్యం లేకుండా భర్త మృతి చెందిన పక్షం రోజుల్లోనే ప్రక్రియను పూర్తి చేసి ఆసరా పొందే అవకాశం ఉంటుంది.

# మండలంలో లాంచనంగా ప్రారంభం అయిన కంటి వెలుగు కారక్రమం

## ముఖ్య అతిదిగా జిల్లా కలెక్టర్ రాజీవ్ హన్మంతు



**భీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 19:** మండలంలోని వంగర ముల్కనూర్ గ్రామాల్లో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు కారక్రమానికి ముఖ్య అతిదిగా జిల్లా కలెక్టర్ రాజీవ్ హన్మంతు, జడ్పి చైర్మన్ మారపల్లి సధీర్ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ పేదల దృష్టి లోపాన్ని నివారించి భవిష్యత్తులో అందుత్వం లేకుండా నివారించాలని అందుకే కంటి వెలుగు కార్యక్రమాన్ని వినిచోగించు కోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని వంద రోజుల పాటు నిర్వహించ నున్నదని గ్రామాల్లోని, మండలంలోని ప్రజలు ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి డిఆర్‌డివో శ్రీనివాస్, డా.ఉమాశ్రీ, జడ్పిటిసి వంగ రవి, ఎంపిపి జక్కుల అనిత రమేశ్, తహశీల్దార్ ఉమారాణి, ఎంపిడివో ఎల్.బాస్కర్, ఎంపివో నాగరాజు, ముల్కనూర్ డా.శ్రీనివాస్, వంగర డా.శ్రీనాథ్, గ్రామ సర్పంచ్ మాడుగుల కొంరయ్య, వంగర గ్రామ సర్పంచ్ రాజు, వంగర ముల్కనూర్ వైధ్యాదికారి రాజ్ కుమార్, రాజేంద్ర రెడ్డి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## మారపెల్లి జడ్పి చైర్మన్ సధీర్ కుమార్



**ఎల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 19:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతాష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్పి చైర్మన్ మారపెల్లి సధీర్ కుమార్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంతో మానవ శరీరంలో జ్ఞానేంద్రియాలు అతి ముఖ్య మైనవని యావతన తెలంగాణ ప్రజానీకం వినియోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి మేకల స్వప్న, వైస్ ఎంపిపి తంగెడ నగేశ్, సొసైటీ బ్యాంకన అధ్యక్షుడు రవిందర్ గౌడ్, పోరెడ్డి రవిందరన రెడ్డి, ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు కదారి రాజు, గ్రామ సర్పంచ్ ఈర కృష్ణవేణి మహెందర్, ఎంపిడివో తూర్పాటి సనీత, డా.హేమద్, సిహెచ్‌వో డా.కలీల్ జవేద్, తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రకటించాలి



**హసన్‌పర్తి ప్రభాతవార్త జనవరి 19:** ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని అనాధ బాలలకోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని హన్మకొండ జిల్లా ఇంచార్జి మంద రాజు, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కోఆర్డినేటర్ బండారు సరేందర్‌లు అన్నారు. గురువారం మండలంలోని ఎర్రగట్టు గుట్ట సమీపంలో ఎంఎస్‌పి మండల పార్టీ అధ్యక్షుడు రాజారపు బిక్షపతి అద్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు ముఖ్య అతిదులుగా పాల్గొని మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరులో జరిగిన జాతీయ సధస్సులో తీసుకున్న నిర్ణయాలకు అనుకునంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో అనాధపిల్లలను మహాజన సోషలిస్టు పార్టీ అక్కున చేర్చుకునే విధంగా ప్రతి గ్రామంలోని అనాధ పిల్లలకు చేయూతను అందించాలని తీర్మానించారు. అనాధపిల్లలకోసం ప్రత్యేక చట్టాలను తయారు చేయాలని, వసతులు కల్పించి విధ్య వైద్యం అందించాలని వారికోసం ప్రత్యేక రిజర్వేశన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

# జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన మల్టీ జోన్ I ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి

***కొత్తగూడెం క్రైం, జనవరి 19 - ప్రభాతవార్త:***

జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన మల్టీ జోన్ 1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి గురువారం జిల్లాలో పర్యటించారు. ముందుగా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న ఐజీపిని ఎస్పీ డాక్టర్ వినీత్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా సాయుధ దళ పోలీసల చేత గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఎస్పీ కార్యాలయాన్ని పరిశీలించి కాన్ఫరెన్స్ హాల్‌లో సీఐ, ఆపై స్థాయి అధికారులందరితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి జిల్లాలోని స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ సాయిమనోహర్, భద్రాచల ఏఎస్పీ రోహిత్‌రాజు, ఏఎస్పీ అక్షాంశ్ యాదవ్, కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు, ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి, మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, పాల్వంచ డీఎస్పీ సత్యనారాయణ, డీసీఆర్‌బీ డీఎస్పీ నందీరాం, ఏఆర్ డీఎస్పీ విజయ్‌బాబు, సీఐలు పాల్గొన్నారు.



# నష్టపోయిన రైతులను పట్టించుకోని ప్రభుత్వం

## సభలతో కాలయాపన చేస్తున్న ముఖ్యమంత్రి

నల్లబెల్లి, జనవరి 19, ప్రభాతవార్త

అకాల వడగండ్ల వర్షాలతో పూర్తిగా నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ సభలు సమావేశాలతో కాలయాపన చేస్తూ పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గురువారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో తిరుపతిరెడ్డి మాట్లాడుతూ వడగండ్ల వానతో పంటంతా సర్వం కోల్పోయి అన్నమో రామచంద్రా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతన్నలను పట్టించుకోవాల్సిన ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఏమాత్రం పట్టించుకోకుండా ఇతర రాష్ట్రాల రైతుల పట్ల కపట ప్రేమ చూపించడం శోచనీయమన్నారు. నష్టపోయిన రైతులు కోలుకునే విధంగా సౌకర్యాలు సమకూర్చాల్సిన ప్రభుత్వం ఒక్క రూపాయి సైతం పరిహారం అందించకపోవడం బాధాకరమన్నారు. లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు ఉచితంగా పంపిణీ చేస్తామని వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులను మోసం చేసిన విషయం వాస్తవం కాదా అన్నారు. 24 గంటల కరెంటు ఉచితంగా ఇస్తామని కేవలం ఆరు గంటలే రైతులకు విద్యుత్‌ను అందించి గొప్పలు చెప్పడం సిగ్గు చేటన్నారు. రెండో సారి అధికారంలోకి వచ్చే ముందు రైతులకు ఏక కాలంలో లక్ష రూపాయల రుణమాఫి చేస్తానని కొత్త నాటకంతో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఆ హామిని విస్మరించడం ప్రజలు గమనిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. రానున్న రోజుల్లో రైతులు, ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలిచి అధికార పార్టీ ప్రజాప్రతినిధులను తరిమికొట్టే రోజులు వస్తాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారి శేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుసుంబ రఘుపతి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాబ్‌సింగ్, కార్యదర్శి జెట్టి రాంమూర్తి, పైడి, ఉపేందర్‌రెడ్డి, లకిడె శివాజి, పైడి, మచ్చిక మహేష్, శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## సహకార ఉద్యమ నాయకులు అర్వనపల్లి రాజేశ్వర్‌రావు

### - ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, జనవరి 19, ప్రభాతవార్త




సహకార ఉద్యమ నాయకులు అర్వనపల్లి రాజేశ్వర్‌రావు అని ఆయన సేవలను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కొనియాడారు. గురువారం మండలంలోని ముగ్దుంపురం శ్రీరామ రైతు విత్తన ఉత్పత్తి సహకార సంఘం వారి ఆధ్వర్యంలో అర్వనపల్లి రాజేశ్వర్‌రావు సంతాప సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో సహకార సంఘాల బలోపేతానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అర్వనపల్లి రాజేశ్వర్‌రావుని కొనియాడారు. వారి జీవితం భవిష్యత్ తరాలకు నేటి యువతకు ఎంతో స్ఫూర్తి దయాకంగా ఉంటుందని అన్నారు. రైతు సంఘాలు, మహిళా పురుషుల పొదుపు సంఘాలను సమర్థవంతంగా నిర్వహించాడన్నారు. ఎంతో విలువైనటువంటి సహకార స్ఫూర్తిని నేటి తరానికి అందించి వారి జీవితం ఎప్పుడు ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల గ్రామ ప్రజా ప్రతినిధులు నాయకులు, పాల్గొన్నారు.

## కార్మిక శాఖ కార్యాలయానికి శాశ్వత భవనాన్ని కేటాయించాలి

నర్సంపేట, జనవరి 19, ప్రభాతవార్త

నర్సంపేటలోని సహాయకార్మిక శాఖ కార్యాలయానికి శాశ్వత భవనం లేకపోవడంతో ఇప్పటివరకు అద్దె భవనాలలో నిర్వహించడం జరుగుతుందని సంబంధిత కార్మిక శాఖ సంయుక్త కమిషనర్ చొరవ తీసుకొని సంబంధిత అధికారుల ద్వారా కార్మిక శాఖ భవనానికి కార్యాలయానికి శాశ్వత భవనాన్ని కేటాయించాలని వరంగల్ జిల్లా కార్యదర్శి ఒక ప్రకటనలో కోరారు. ఈ అద్దె భవనాల నిర్మాణాలకు ప్రభుత్వ వారు తగిగిన నిధులు కేటాయి ంచకపోవడం లేదని శాఖ సిబ్బంది సకాలంలో అద్దెలు చెల్లించకపోవడంతో యజమానులు కార్యాలయాలకు సైతం తాళాలు వేయడం జరుగుతుంది. ఈ క్రమంలో వివిధ పథకాలకు దరఖాస్తు చేసుకున్న కార్మికులు వివిధ ప్రాంతాల నుంచి కార్మిక శాఖ కార్యాలయానికి వస్తూ ఉంటారు ఈ క్రమం లో కార్యాలయానికి తాళం వేసి ఉండడంతో ఆయోమయానికి గురవు తున్నారని ఈ క్రమంలో వారిని అడగగా ప్రభుత్వం నుండి కార్యాలయ నిర్వాహణకు నిధులు ఇవ్వడం లేదని అందువల్లనే యజమానులు తమ ఇంటికి తాళాలు వేసుకున్నారని బదిలీ ఇవ్వం జరుగుతుంది. ఈ క్రమంలో యజమానుల నుండి అనేక ఇబ్బందులను సిబ్బంది ఎదురొనంకటున్నారు. ఇప్పటికైనా సంబంధిత కార్మిక శాఖ సంయుక్త కమిషనర్ చొరవ తీసుకొని సంబంధిత అధికారుల ద్వారా కార్మిక శాఖ భవనానికి కార్యాలయానికి శాశ్వత భవనాన్ని కేటాయించాలని కోరుకున్నారు.

## సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండాలి

కేసముద్రం, జనవరి 19, ప్రభాతవార్త



యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని కేసముద్రం ఎస్ఐ రమేష్‌బాబు కోరారు. నేషనల్ హ్యూమన్‌రైట్స్, సోషల్ జస్టిస్, సోషల్ సర్వీస్ ఫర్ ఫేంజ్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఈ సంస్థ ద్వారా అందిస్తున్న సామాజిక సేవలు అభినందనీయమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మానవ హక్కులు, చట్టాలు, సామాజిక బాధ్యతలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్, మండల అధ్యక్షుడు కొనకటి మహేందర్‌రెడ్డి, జిల్లా కమిటి సభ్యుడు కొలసాని విక్రంరావు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర ఆలయంలో చోరీ

ఖానాపురం, జనవరి 19, ప్రభాతవార్త



మండలంలోని బుధరావుపేట గ్రామం లో గల శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో దొంగలు హుండిని ఎత్తుకుపోయిన సంఘటన చోటుచేసు కుంది. పూజారి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగానే తెల్లవారు జామునే గుడి లోపలికి రాగానే గుడి ప్రధాన హుండి లేకపోవడంతో స్థానిక పోలీ సులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించడం జరిగిందని తెలిపారు. ఎస్ఐ పిట్టల తిరుపతి డాగ్ స్కాడ్‌తో తనిఖీలు నిర్వహించగా హుండి సమీప చెరువు కట్ట సమీపంలో పడేసి ఉన్నట్లు కనుకున్నారు. ముండిని పగుల కొట్టి దానిలో ఉన్న నగదును అపహరించుకుపోయినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## భవన నిర్మాణ ములుగు పట్టణ అధ్యక్షులుగా అశోక్ మాదిగ

ములుగు, జనవరి 19, ప్రభాతవార్త :

ములుగు జిల్లా బొద్దాయి వద్ద ములుగు జిల్లా భవన నిర్మాణ తాపీ మేస్త్రీ సంఘం జిల్లా కమిటీ నిర్మాణం చేసుకోవడం జరిగింది. ములుగు జిల్లా తాపీ మెస్త్రీల సంఘం అధ్యక్షునిగా బొచ్చు అశోక్ మాదిగ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా ఉపాధ్యక్షులుగా దేవళ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కందికొండ కుమార స్వామి, సహాయ కార్యదర్శి చల్లా లక్ష్మణ్, కోశాధికారి ఎర్ర శంకర్, సలహాదారులు కురిమిళ్ల రాజేందర్, ప్రచార కార్యదర్శి కావటి కుమార్, రాయిని వాను చల్లా ప్రసాద్, మాగంటి నరేష్, మంచ సురేష్, శ్రీను సదస్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఖానాపురం ప్రెస్‌క్లబ్ కమిటీ ఎన్నిక

ఖానాపురం, జనవరి 19, ప్రభాతవార్త

మండల ప్రెస్‌క్లబ్ కమిటి ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటి గౌరవ అధ్యక్షుడు కందోజు శ్రీనివాస్ తెలిపారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా తడుగుల స్వామి, ప్రధాన కార్యదర్శిగా గండ్రాతి రమేష్, కోశాధికారిగా పేరాల హరీష్‌రావు, సభ్యులుగా నూకల వీరభద్రం, డెంకల వెంకటేశ్వర్లు, వీరమల్ల శశి, ప్రవీణ్‌లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

## కంటివెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



జఫర్‌గడ్, జనవరి19 ప్రభాతవార్త :

కంటివెలుగు శిబిరాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్ అన్నారు. మండలకేంద్రంలోని జఫర్‌గడ్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్యశాఖ ద్వారా మండలకేంద్రంలోని ఉన్నత శ్రేణి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో రెండవ విడత కంటివెలుగుశిబిరం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు పథకంతోపేదలకు ఎంతో లబ్దిచేకూరుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింగరావు, ఎంపీటీసీ జ్యోతి రజిత-యాకయ్య, ఇల్లందుల స్రవంతి-మొగిలి హిమ్మత్‌నగర్, ఎంపీటీసీ నీలమ్మ, సోమిరెడ్డి, జఫర్‌గడ్‌గ్రామశాఖ అధ్యక్షులు కుల్లరాజు,మండల ప్రభుత్వ వైద్యధికారులు రాజు, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మెరుగైన బోధనను విద్యార్థులకు అందించాలి

జఫర్‌గడ్, జనవరి19 ప్రభాతవార్త :

విద్యార్థులకు ఉపాధ్యాయులు మెరుగైన విద్యను అందించాలని మండలంలోని ఏఎంవో శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని యుపీఎస్ తీగారం పీఎస్ తమ్మడపల్లి జి యుపీఎస్ ఓబులాపూర్ పీఎస్ కూనూర్ ఎఫ్ ఎల్ఎన్ ప్రోగ్రాం ప్రగతిలో భాగంగా ఏఎంవో శ్రీనివాస్, ఎంఈవో భగవాన్ పాఠశాలలను సందర్శించారు. మన ఊరి మనబడి లో భాగంగా యుపీఎస్ తీగారం పీఎస్ తమ్మడపల్లి జి పనులను పరిశీలించి మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. వివిధ పాఠశాలలను సందర్శించిన సమయంలో ఏఎంఓ శ్రీనివాస్ విద్యార్థుల ప్రగతిని తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులకుసూచనలు చేశారు. ఎంఐఎస్ శివకృష్ణ, సీఆర్‌పీలు స్వామి, సాంబయ్య, బాబు, రమాదేవి, సునీత పాల్గొన్నారు.



## కంటివెలుగు ప్రతిష్టాత్మక పథకం

కేసముద్రం, జనవరి 19, ప్రభాతవార్త

రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ప్రవేశ పెట్టిన కంటివెలుగు పథకం ఎంతో ప్రతిష్టాత్మకమైందని ఎంపిపి ఒలం చంద్రమోహన్ అన్నారు. మండలంలోని విలేజ్ కేసముద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, ఎంపిడిఓ రోజారాణి, సర్పంచ్ ప్రభాకర్, తహసీల్దార్ ఫరీద్, సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనాన్ని అజాగ్రత్తగా ఆపిన వారిపై కేసు నమోదు

చెన్నారావుపేట, జనవరి 19, ప్రభాతవార్త

రోడ్డుపై వెళుతున్న వాహనాన్ని అజాగ్రత్తగా ఆపిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. ఈ నెల 15న గోపగాని సాయిచరణ్ అనే వ్యక్తి తన పల్సర్ బైక్‌పై నెంబర్ వన్ కాలనీలోని తన అత్తగారింటికి వచ్చారన్నారు. అదే రాత్రి సమీపంలోని వైన్ షాపు వద్ద టీఎస్24పి9659 నెంబర్ గల వాహనము ఢీకొట్టిందన్నారు. దీంతో ద్విచక్ర వాహనంపై ఉన్న సాయిచరణ్‌కు గాయాలు కాగా వెంటనే ఆసుపత్రికి తరలించారన్నారు. బాధితుడి సోదరుడు గోపగాని నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వాహనాన్ని అజాగ్రత్తగా ఆపిన వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.


IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGAREDDY DISTRICT, AT: HAYATHNAGAR.
I.A. No. 1345 of 2019
In
O.S. No. 64 of 2009

Between:-
M. Anand Rao (Died per LR's), M. Annapurna & Others.
....Petitioners/ Plaintiffs
And
K. Rajendra Prasad (Died), B.Shankar Yadav & Others.
....Respondents/Defendants

To.
Kachaveeni Rajamani, W/o. K. Rajendra Prasad, Aged about: 40 years, Occ: House wife, R/o. 15-65, Karlmarks colony, Bhoopalapally (V & M) Bhoopalapally District, Telangana State.

Please take notice that the Petitioners/ Plaintiffs herein have filed the above petition for service of summons in this case, suit for cancellation of sale deed Document No. 5356/2007. Dated 13/04/2007 against you and the notices is in the Ordinary course of service could not be served on you, the said case is stands posted to **06/02/2023** for your appearance.

You are hereby directed to appear on **06/02/2023 at 10:30 AM** in the above said court either in person or through an Advocate, if you fail to be appear or represented by your advocate on the said Date and time and the matter will be decided in your absence as per law.

( BY ORDER OF THE COURT )

**SHANKAR AMBATI**
Advocates
Hyderabad -70, Cell: 9848461863

పరకాల వార్త

## కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పర్వతగిరి, జనవరి 19, (ప్రభాతవార్త



సర్వేంద్రియానాం నయనం ప్రధానం అనే సూక్తితో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమం చేపట్టిందని యంపీపీ కమలాపంతులు, జడ్పీటీసీ కో ఆప్షెడ్ సభ్యులు సర్వర్, వైస్ యంపీపీ రాజేశ్వరరావులు అన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కంటివెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. గురువారం మండలంలోని కొంకపాక గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ కమలాపంతులు, వైస్ ఎంపీపీ రాజేశ్వరరావు, జడ్పీ కోఆప్షెడ్ సభ్యులు మహహ్మద్ సర్వర్, సర్పంచ్ వర్యాల రమేష్ లు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోహన్‌రావు, వైస్ చైర్మన్ మధుసూదన్ రావు, ఉపసర్పంచ్ రంజిత్ కుమార్, వైద్యాధికారి శ్రీవిద్య, పంచాయతీ కార్యదర్శి ఎస్‌కె హుస్సేన్, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ప్లీనరీ జయప్రదం చేయండి


పరకాల, జనవరి 19, (ప్రభాతవార్త

యంసిపిఐ(యు) జిల్లా ప్లీనరీ జయప్రదం చేయాలని యంసిపిఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శి నీల రవీందర్ కోరారు. గురువారం పట్టణంలోని అమరధామంలో ప్లీనరీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ పోరాటాల పురిటి గడ్డ పరకాలలో జరిగే పీర్ల జిల్లా ప్లీనరీని జయప్రదం చేయాలని కోరారు. పట్టణంలోని స్వర్ణ గార్డెన్‌లో ఈ నెల 20, 21 రెండు రోజుల పాటు జరిగే ప్లీనరీకి జిల్లా వ్యాప్తంగా 200 మంది ప్రజాప్రతినిధులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌రెడ్డి, హంసారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు మంద భద్రయ్య, నవీన్, కుమార్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్

పర్వతగిరి, జనవరి 19, (ప్రభాతవార్త

చింత నెక్కొండ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం మన గౌరవ అభివృద్ధి ప్రధాత టీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు గురువారం కార్యక్రమాన్ని సర్పంచ్ ఘటిక సుష్మా మహేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దర్శోజు దేవేందర్ చారి, కార్యదర్శి సరిత, ప్రభుత్వ డాక్టర్ చింత నెక్కొండ స్పెషల్ ఆఫీసర్ రమేష్, శ్రీనివాస్, ఏఎన్ఎం శారద, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యం

### కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### అదనపు కలెక్టర్ సంధ్యారాణి

పరకాల, జనవరి 19, (ప్రభాతవార్త



అంధత్వ నివారణ ప్రభుత్వ లక్ష్యమని పేదల కంట్లో వెలుగులు చూడడం కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి తెలిపారు. గురువారం పరకాల పట్టణంలోని ప్రభుత్వ యునాని ఆసుపత్రిలో రెండవ విడత కంటి వెలుగు కేంద్రాన్ని స్థానిక మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వార్డు కౌన్సిలర్ గొర్రె స్రవంతి రాజు, ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ శేషాంజన్‌స్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కంటి చూపు కోసం ఇంతటి భారీ కార్యక్రమం ఇప్పటి వరకు ప్రపంచంలో ఎవరు చేపట్టలేదని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. పరీక్షల నిర్వాహణ అనంతరం దృష్టిలోపాలు అవసరమైన వారికి కళ్లద్దాలు, మందులు, అందజేస్తామన్నారు. రాష్ట్రంలో మెట్టమొదటి సారిగా 2018లో మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రెండవ విడుతలో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షను నిర్వహించేలా పట్టణ ప్రాంతాల్లో 174 కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో 208 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రెండవ విడత కంటివెలుగు కార్యక్రమం ద్వారా ఇప్పటికే 50 వేలకు పైగా కళ్లద్దాలను తెప్పించడం జరిగిందని, అవసరం మేర ప్రిస్క్రైబ్డ్ కళ్లద్దాలను కూడా ఆర్డర్ చేసి ఆశా, ఎఎన్ఎంల ద్వారా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారందరు రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ మాట్లాడుతూ అంధత్వ రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు చేపట్టిన గొప్ప కార్యక్రమం కంటి వెలుగు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకొని ఏమైనా దృష్టిలోపాలు ఉంటే నవరించుకోవాలన్నారు. పరకాల మున్సిపాలిటీలో కంటివెలుగు శిబిరాలు సజావుగా జరిగేందుకు మున్సిపాలిటీ తరుపున అన్ని విధాలుగా సహయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఆర్డీవో రాముసాయక్, నియోజకవర్గ ప్రోగ్రం ఆఫీసర్ డా.లలితాదేవి, మండల స్పెషల్ ఆఫీసర్ సురేఖ, వైస్ చైర్మన్ విజయపాల్‌రెడ్డి, డాక్టర్ స్వాతి, డాక్టర్ అనూహ్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, పరకాల జడ్పీటిసి మొగిళి, బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, వైద్య మెప్మా సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కోరం లేక సర్వ సభ్య సమావేశం వాయిదా

### ఫోన్లు చేసినా స్పందించని ఎంపిటిసిలు

పరకాల, జనవరి 19, (ప్రభాతవార్త

ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన ప్రజాపతి నిధులు మండల సమావేశానికి హాజరుకాకపోవడంతో గురువారం జరిగే మండల సర్వసభ్య సమావేశం చివరికి వాయిదా పడింది. పరకాల మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం కోరం లేక వాయిదా పడింది. రెండు గంటలు వేచి ఉన్నప్పటికి సరిపడా సభ్యులు రాకపోవడంతో వాయిదా వేశారు. సభ్యులకు ఎంపిడివో ఫోన్లు చేసినప్పటికి స్పందన కానరాలేదు. సమావేశం జరగదన్న సమాచారం ఉందో తెలియదుగానీ, అధికారులే తాపీగా 11.30 గంటలకు రావడం కనిపించింది. ఎంపిపి తక్కళ్లపల్లి స్వర్ణలత మాత్రమే సమావేశానికి హాజరుకాగా, మిగతా నలుగురు సభ్యులు సమావేశానికి హాజరుకాలేదు. 12.15 గంటల సమయంలో ఇంచార్జి ఎంపిడివో రాజేంద్రప్రసాద్ సభ్యులకు ఫోన్ చేసి ఆహ్వానించడం కనిపించింది. అయినప్పటికి సభ్యులు సమావేశానికి హాజరయ్యేందుకు విముఖత చూపించారు. మరో 15 నిమిషాలు చూసి సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపిడివో ప్రకటించారు. సభ్యులు రాకపోవడానికి రాజకీయ కారణాలు ఉన్నట్లు తెలిసింది.



## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపిపి తక్కళ్లపెల్లి స్వర్ణలత

పరకాల, జనవరి 19, (ప్రభాతవార్త



కంటి వెలుగును ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఎంపిపి తక్కళ్లపల్లి స్వర్ణలత కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కేంద్రాన్ని మండలంలోని నాగారం గ్రామంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, గ్రామ సర్పంచ్ కట్కూరి స్రవంతి దేవేందర్‌రెడ్డితో కలిసి ఎంపిపి తక్కళ్లపల్లి స్వర్ణలత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఉద్యమ నేత ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ప్రజలందరికి ఉచితంగా ప్రభుత్వమే అన్ని రకాల కంటి పరీక్షలు చేస్తున్నారని, ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు వైద్య పరీక్షలతో పాటు మందులు, కళ్లజోళ్లు అందిస్తున్నా రన్నారు. అవసరమైతే శస్త్ర చికిత్సలు కూడా ప్రభుత్వమే చూపిస్తుందని, కంటి వెలుగు విజయవంతం చేయడం ద్వారా అంధత్వంలేని తెలంగాణను సాధించడమే కేసిఆర్ ఉద్దేశ్యమని అన్నారు. డాక్టర్ లలితాదేవి, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వేతనమే ముఖ్యం... విధులకు లేదు ప్రాముఖ్యం!

### నేతల హామీల్లా... అధికారుల తీరు!

పరకాల- (ప్రభాతవార్త

పరకాల పురపాలక సంఘం పరిధి. నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కూడా ఉంది. ఆర్డీవో, ఏఎస్పి స్థాయి వరకు వివిధ శాఖల అధికారులు ఉన్నారు. ఆయా శాఖల అధికారులు తాము నిర్వహించాల్సిన విధులకు సరైన ప్రాముఖ్యత ఇవ్వడం లేదని కేవలం వేతనానికే ప్రాధాన్యత నిస్తూ తూతూ మంత్రంగా విదులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. తమ పాలకులే హామీలు ఇస్తూ అమలు చేయడం లేదు కదా... అన్న చందంగా నెల నెలా వేతనాలు వస్తున్నాయని ధీమాతో వస్తే... వస్తారు. లేదా రారు. వచ్చినప్పుడైనా తమ విధులను సంబంధించిన వారికి తెలిసేలా తీసుకున్న చర్యలు లేవని అన్ని వర్గాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మార్కెట్‌కు వెళితే తూకంలో మోసం, కిరాణానికి పోతే ఒక్కొక్క పదార్థాలు నాలుగు రకాలు ఇందులో సాధారణంగా కల్తీ సరుకులకు ప్రాధాన్యతనిస్తూ విక్రయిస్తున్నారు. అంతేకాకుండా ఒక్కొక్క కిరాణా షాపులో ఒక వస్తువుకు ఒక్కొక్క రేటు. ఆయా షాపుల్లో ధరల పట్టిక కూడా ఉండదు. ఆషాపులో ఇష్టారాజ్యాంగా వినియోగదారుడు నష్టపోతున్నా పట్టించుకోరు. దానిని చూసుకోవాల్సిన అధికారులు ఉన్నారు కదా తామెందుకంటు కావాలని స్తబ్దుగా ఉండిపోతున్నట్లు పలువురు చెప్తున్నారు. అలాగే చిన్నారులు తినే చిరుతిళ్ల కాలం చెల్లిన విక్రయిస్తున్న పరకాలలో తనిఖీ చేసిన అధికారులు లేరని వారికి నెల గడిస్తే చాలు వేతనం అందుతుందనే ధీమా. బేకరీల్లో సైతం శుభ్రత పాటించకుండా చెమట కంపుతో బ్రెడ్‌లు, కేకలు ఇతరాత్ర పదార్థాలు తయారు చేస్తున్నా వాటిపై తనిఖీలు, నిఘా లేకపోవడం పట్ల వినియోగదారులు అధికారుల తీరు పట్ల విమర్శిస్తున్నారు. పలు మద్యం షాపుల అండదండలతో నడుస్తున్న బెల్ట్ షాపుల్లో లూట్ కల్తీ మద్యం అమ్మకాలు జరపడం నేరమని తెలిసిన ఆ దందా కొనసాగడం గమనార్హం. అంటున్నారు. ఇలా వివిధ రకాల వస్తు సామాగ్రి విక్రయాలలో జరుగుతున్న అక్రమ చరిత్ర పట్ల అధికారులు తీసుకున్న చర్యలు శూన్యమని పలువురు ఆరోపిస్తున్నారు. నియంత్రించాల్సిన ఆయా శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజల ఆరోగ్య అనారోగ్యం పాలు కాదు కదా అంటున్నారు.

# పనిలో నిబద్ధత అంకితభావం

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 19 ప్రభాతవార్త :
పనిలో నిబద్ధత, అంకితభావం తోనే వ్యక్తికి గుర్తింపు అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అన్నారు. విశ్వవిద్యాలయ కమిటీ హాల్‌లో వసతి గృహ వెయిటర్ ఎ.కొమురయ్య పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వసతిగృహంలో పనిచేయటం కత్తిమీద సాములాంటిదని, ఇటు విద్యార్థులను, అధికారులను ఇబ్బంది పర్చకుండా పనిచేయగలగడం గొప్ప విషం అని, సమయపాలనతో అన్ని సమస్యలకు పరిష్కారం వస్తుందన్నారు. అనంతరం కొమురయ్య దంపతులను శాలువా, బోకే, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వసతిగృహ సంచాలకులు డాక్టర్ బి.మంజుల, ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య, నవీన్, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ సంయోజకులుగా వ్యవహరించారు.




# రెగ్యులేటరీ కమీషన్ ఆదేశాలు ఉపసంహరించుకోవాలి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
ప్రతి నెల ఇందన సర్దుబాటు చార్జీలను పెంచుకోవచ్చని, ఈ పెంపుదలకు రెగ్యులేటరీ కమీషన్ అనుమతులు అవసరం లేదని తెలుపుతూ డిస్ట్రిబ్యూటరీ కమిటీ(డిస్కాంట్)లకు విద్యుత్ నియంత్రణ మండలి స్వేచ్ఛ కల్పించడం పట్ల సీఐటీయు హన్మకొండ జిల్లా కమిటీ అభ్యంతరం వ్యక్తం చేస్తుందని జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అభ్యంతరము తెలిపారు. విద్యుత్ వినియోగదారులపై భారాలు మోపే ఈ ఆదేశాలను తీవ్రంగా ఖండిస్తూ, తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనుమతి లేకుండానే డిస్కాంటు గత సంవత్సరం డెవలప్మెంట్ చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై భారాలు వేసి వేల కోట్ల రూపాయలను అక్రమంటా వసూలు చేసాయన్నారు. డిస్కాంటు అంతర్గత సామార్థ్యం పెంచుకోకుండా వినియోగదారులపూవ భారాలు వేస్తున్నాయి. వినియోగదారుల కోట్లాది రూపాయలు వస్తున్నాయి. ఇది సరైంది కాదని కేంద్ర ప్రభుత్వ సలహా మేరకు డిస్కాంలు ప్యూయల్ సర్ చార్జీలు ఎప్పటికప్పుడు వసూలు చేసుకోవాలని గత నాలుగు రోజుల క్రితం విద్యుత్ నియంత్రణ మండలి ప్రకటించడం అత్యంత దుర్మార్గమన్నారు. వినియోగదారులపై భారాలు పడకుండా చూడాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు.

# భూకబ్జాదారుల ఆగడాలను నియంత్రించాలి: నాయిని

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ
భూకబ్జాదారుల ఆగడాలను నియంత్రించడానికి ఏసీపీ స్థాయి ప్రత్యేక అధికారిని నియమించాలంటూ వరంగల్ పోలీస్ కమీషనర్‌కి కాంగ్రెస్ జిల్లా నాయకులు నాయిని రాజేందర్‌రెడ్డి వినతి పత్రం అందించారు. ఈ నెల 26 నుండి హన్మకొండలో జరిగే హాత్ సే హాత్ జూడో పాద యాత్రకు పర్మిషన్ ఇవ్వాలని ఆయన కోరారు. పోలీస్ కమీషనరేట్ పరిధిలో అధికార పార్టీ నాయకులు తమ అంగబలంతో అర్థబలంతో ప్రజలను భయభ్రాంతులను చేసి భూ కబ్జాలు చేస్తున్నారని ఇటీవలే వరంగల్ పశ్చిమలో ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ అనుచరుడు కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ భూకబ్జా విషయం మమనం వార్త పత్రికలో చేశామని ఇప్పటికి ఇంకా అధికార ప్రజాప్రతినిధి కనుసన్నల్లో ఈ భూకబ్జా దందా కొనసాగుతుందని రెవిన్యూ, పోలీస్ అధికారులను అడ్డుపెట్టుకొని తమకు అడిగి వారేలేరంటూ కార్పొరేటర్ల ద్వారా భూదందాలు చేయిస్తున్నారని పేర్కొన్నారు. కాబట్టి భూకబ్జాదారుల నుండి బాధితులను రక్షించి వారికి న్యాయం చేయడానికి ఏసీపీ స్థాయి ప్రత్యేక అధికారిని నియమించి భూకబ్జాదారుల ఆగడాలను అకరిట్టాలని వరంగల్ పోలీస్ కమీషనర్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# ఛలో కలెక్టరేట్ మహాధర్నాను విజయవంతం చేయాలి



స్టేషన్‌ఘన్‌పూర్‌లో, జనవరి19 ప్రభాతవార్త :
జిల్లాలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో ఈనెల 30న తలపెట్టిన జనగామ జిల్లా కలెక్టరేట్ మహాధర్నాలో వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట సురేందర్ పిలుపు నిచ్చారు. గురువారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని పోచమ్మ గుడి ప్రాంగణంలో గ్రామ విస్తృతస్థాయి సమావేశం సంఘం నాయకుడు గండిరాజు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. సమావేశానికి సురేందర్ ముఖ్య అతిథిగా హాజరై వికలాంగుల ఛలో కలెక్టరేట్ మహాధర్నా కరపత్రం విడుదలను ఆవిష్కరించారు. అధ్యక్షునిగా బి.లింగుస్వామి, ప్రధాన కార్యదర్శిగా గోవింద లక్ష్మీ, ఉపాధ్యక్షులుగా దారా అరుణ, సహాయ కార్యదర్శిగా కోట భాగ్య, పి.యాదమ్మ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షుడు పిట్టల కుమార్, ప్రధాన కార్యదర్శి ఆకారపు కుమార్, సహాయ కార్యదర్శి యాదగిరి, కామల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సర్వేంద్రియానాం నయనం ప్రధానం

బచ్చన్నపేట, జనవరి19 ప్రభాతవార్త :
సర్వేంద్రియానాం నయనం ప్రధానమని జనగామ జిల్లా రైతుబంధు జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి అన్నారు. మండ లంలోని ప్రతి గ్రామంలోను కంటి వెలుగు శిబిరాల ద్వారా చూపు తక్కువగా ఉన్న ప్రతీ ఒక్కరికి కంటి వెలుగు మంచిగా కనిపిం చాలని అన్నారు. గురువారం మండలకేంద్రంలో, గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, జడ్పీ వైస్ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మీ, ఆలీం పూర్ గ్రామల్లో ఎంపీపీ భావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు రెండవ విడత నిర్వహించే కంటివెలుగు శిబిరం ప్రారంభించారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘురామ కృష్ణ, మండల వైద్యాధికారి సిద్ధార్థరెడ్డి, సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, నరెడ్ల బాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు అనిల్‌రాజ్, రేవతి, కారోబార్‌లు, వైద్యసిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ దండోర సభను జయప్రదం చేయాలి



రఘునాథపల్లి, జనవరి19 ప్రభాతవార్త :
ఈనెల 22న నాగర్‌కర్నూల్‌లో జరిగే దళితగిరిజన ఆత్మగౌరవ దండోర సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్‌పార్టీ జిల్లానాయకుడు మేకల నరేందర్ పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రంలో దళిత గిరిజన ఆత్మగౌరవ దండోర సభ వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్, ఎంపీటీసీ అల్లిబిల్లి కృష్ణ, సీనియర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు తుడి సుదర్శన్, బొల్లపల్లి కుమారస్వామి, గ్రామ అధ్యక్షుడు కడారి రవి, జీడిగంటి రాజ్‌కుమార్, కాంగ్రెస్‌పార్టీ మండల యూత్ అధ్యక్షుడు గొల్లూరి పృథ్వీరాజ్, ఎడ్ల బాలు, ఎడ్ల వెంకటస్వామి పాల్గొన్నారు.




## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన చీఫ్‌విప్



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
పట్టణంలోని 54వ డివిజన్ పోచమ్మకుంటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, వరంగల్ పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి వెలుగు శిబిరం ప్రారంభం అనంతరం పరీక్షల కోసం విచ్చేసిన వారికి ప్రత్యేక శిబిరం యొక్క ప్రాధాన్యతను వివరించి పరీక్ష చేసుకున్న ప్రజల కంటి చూపు మెరుగుదల గురించి ఆరా తీశారు. అనంతరం తానే స్వయంగా వైద్య సిబ్బంది పర్యవేక్షణలో కంటి పరీక్షలు చేసుకొని వారి సూచన మేరకు అబద్దాలు తీసుకున్నారు. ప్రజలందరు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, కార్పొరేటర్లు గుంటి రజిత శ్రీనివాస్, సోదా కిరణ్, చెన్నం మధు, డీఎంహెచ్‌వో సాంబశివరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ ప్రసిడెంట్‌ను పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ప్రసిడెంట్ వేముల నాగరాజు తల్లి వేముల లక్ష్మి చిత్రపటానికి బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి దేశినీ సదానందంగౌడ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ, ఐటిఅండ్ సోషల్ మీడియా సెల్ జిల్లా కన్వీనర్ తోపుచెర్ల మధు సుదన్, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు పుల్యాల రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 26మంది డిబార్

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 19 ప్రభాతవార్త :
కేయూ పరిధిలో జరుగుతున్న డిగ్రీ ఐదవ సెమిస్టర్ పరీక్షలలో 26మంది విద్యార్థులు మాల్‌ప్రాక్టీస్ కింద బుక్‌చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఆచార్య జె.మధుకర్, డాక్టర్ ఎ.నరేందర్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఇచ్చోడ కాకతీయ డిగ్రీ కాలేజీలో ఆరుగురు, సాయి సమతా డిగ్రీ కాలేజీలు ముగ్గురు, జన్నారం ఎఆర్‌ఎస్ డిగ్రీ కాలేజీలో పదిమంది, ములుగుప్రభుత్వ డిగ్రీకాలేజీలో ఇద్దరు, భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో నలుగురు, శ్రీసాయి డిగ్రీ కాలేజీలో ఒక్కరు మాల్‌ప్రాక్టీసు కింద బుక్ అయినట్లు తెలిపారు.

# దృష్టి లోపాన్ని నివారించడమే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నర్సంపేట, జనవరి 19, ప్రభాతవార్త

దృష్టిలోపాన్ని నివారించి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా గతంలో ఎన్నడు లేని విధంగా ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం 21వ వార్డులో ఓడీసీఎంఎస్ చైర్మన్, మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్స్‌తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొత్తం 1099 కేంద్రాల్లో దృష్టి లోపం ఉన్న ప్రతి ఒక్కరికీ పరీక్షలు నిర్వహించి, నిర్విరామంగా మూడు నెలల పాటు జరుగనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పరీక్షలు నిర్వహించిన అనంతరం మెడిసిన్స్, కళ్లద్దాలు అందించి అవసరమేతే శస్త్ర చికిత్స చేయబడుతాయన్నారు.

**దుగ్గొండిలో...**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కేశవపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగుల బలహీన వర్గాల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా నిలుస్తున్నారన్నారు. అందత్వంతో నిరుపేద ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండాలని కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. కంటి వెలుగుతో దృష్టి లోపం సమస్యకు శాశ్వత పరిష్కారం అవుతుందన్నారు. చరవాణితో టీవీల ద్వారా చాలా మందికి దృష్టి సమస్య వస్తుందన్నారు. అనంతరం కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కండ్ల జోడును పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కృష్ణప్రసాద్, ఎంఆర్వో సంపత్‌కుమార్, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఎంపివో శ్రీధర్‌గౌడ్, డాక్టర్లు కిరణ్‌రాజ్, పవన్‌కుమార్, వనమాల హెచ్ఇవో సాంబయ్య, పిహెచ్ఎన్ మేరి, ఏపిఎం రాజ్‌కుమార్, సూపర్‌వైజర్ రవీందర్, స్టాఫ్ నర్సు సబిత, ప్రసన్న జ్యోతి, ఎంపిటిసి, మోర్తాల రాజు, సర్పంచ్ నారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, హెల్త్ అసిస్టెంట్లు రహెమాన్ సాయికుమార్, చాణిక్య, ఏఎన్ఎంలు సరస్వతి, రజిత, ఐసిడిఎస్ శ్రీదేవి, అంగన్‌వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమ శిబిరాలను మండలంలోని నల్లబెల్లి, మేడపల్లి ప్రాథమిక వైద్యశాల పరిధిలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గురువారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంట్లో కంటి సమస్యలు లేకుండా పూర్తిగా నిర్మూలించేందుకు ముఖ్యమంత్రి కేసిఆర్ చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ప్రతి ఇంటికి వెలుగులా మారిందన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సూచించిన కంటి వెలుగు కేంద్రాలలో సద్వినియోగ పర్చుకోవాలని ఆయన కోరారు. అనంతరం మేడపల్లి గ్రామంలోని, నల్లబెల్లి మండల కేంద్రంలోని గ్రామస్తులను కంటి అనారోగ్య సమస్యల పట్ల అడిగి తెలుసుకోవడంతో పాటు ఏర్పాటు చేసిన శిబిరాలను పరిశీలించారు. వీరి వెంట ఆర్డీవో శ్రీనివాస్, మండల ప్రత్యేకాధికారి డీటీడీవో జహిరోద్దిన్, స్థానిక జడ్పిటిసి, జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి, ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, వైస్ ఎంపిపి గందె శ్రీలత, శ్రీనివాస్‌గుప్తా, తహసీల్దార్ దూలం మంజుల, ఎంపిడివో విజయ్‌కుమార్, వైద్యాధికారులు శశికుమార్, పిబి ఆచార్య, వైద్య సిబ్బంది, ఆశా సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపురంలో....**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల కేంద్రంలో గురువారం జెసి అశ్వినితానాజీ వాకాడేలు ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించి కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు జడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్‌లు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మరావుపేట సర్పంచ్ శృతిపూర్ణచందర్, సొసైటి వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో....**

రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం మండలంలో గురువారం ఘనంగా ప్రారంభమైంది రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో చెన్నారావుపేటతో పాటు ఉప్పరపల్లి జల్లి గ్రామాల్లో ఈ శిబిరాలను ఏర్పాటు చేయగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు కుండె మల్లయ్య గరిగె సతీష్, శ్రీధర్‌రెడ్డిలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే ఈ కార్యక్రమాన్ని మండల ప్రత్యేకాధికారి డాక్టర్ బాలకృష్ణతో పాటు ఎంపిడివో ప్రకాష్ ఆయా కేంద్రాలను సందర్శించి కార్యక్రమం ఎలా నిర్వహిస్తున్నారు. ఎలాంటి వసతులు అందుబాటులో ఉన్నాయో తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బానోతు పత్తినాయక్, కోఆప్షన్ సభ్యుడు ఎండి. రఫి, వైద్యాధికారులు సరోజ, సుమన్, కంటి వెలుగు వైద్యులు భరత్‌కుమార్, ప్రసూన పృద్వీరాజ్, మాజీ ఎంపిపి జక్క అశోక్, సిబ్బంది, రామ్మేల్, శివాజీ, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా దొంతి

**- కాంగ్రెస్ నాయకులకు భరోసా**

నర్సంపేట, జనవరి 19, ప్రభాతవార్త

నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచి 40 ఏళ్లుగా ప్రజాసేవలో ఉంటూ నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించిన మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాకర్తలకు కొన్నంత భరోసా అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో గురువారం 5, 10 డివిజన్ల్లో కార్యకర్తల సమావేశాలు నిర్వహించి కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిపిసిసి మెంబర్ పెండెం రామానంద్, నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, ఒర్సు తిరుపతి మాట్లాడుతూ దొంతి మాధవరెడ్డి మనకు నాయ కుడిగా దొరకడం నర్సంపేట నియోజకవర్గం కార్యకర్తలు, ప్రజల అదృష్టమని, అలాంటి నాయకుడు నుంచి మరిన్ని సేవలు పొందాలంటే కార్యకర్తల శ్రమ మీద ఆధారపడి ఉందన్నారు. వచ్చే ఎన్నికలలో కార్యకర్తలు మరింత కష్టపడి చేయాలని వారికి ఆపద వచ్చినా మాధవరెడ్డి అండగా ఉంటారని వారు పేర్కొన్నారు.

**ఐదవ డివిజన్ కమిటీ...**

గౌరవ అధ్యక్షులుగా కూనాడి అనంతరెడ్డి, అధ్యక్షులుగా పొన్నం నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఈదుల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఎర్ర రాజేష్, కోశాధికారి పాలడుగుల ప్రభాకర్, సభ్యులు కటకం యాదగిరి, ఎర్ర స్వామి, రాధరపు బిక్షపతి, గౌరవ సలహాదారు లుగా గెట్ల రామచంద్ర, యూత్ అధ్యక్షులుగా వస్కుల రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

**10వ డివిజన్ కమిటీ...**

పదవ డివిజన్ అధ్యక్షులుగా మోటం రవికుమార్, ఉపాధ్యక్షులుగా దండు ఐలయ్య, వస్తాం రాము, ప్రధాన కార్యదర్శిగా పోశాల సురేష్, సహాయ కార్యదర్శిగా కీర్తి శివప్రసాద్, కొత్తగట్టు కుమార్, మద్దెల రాజు, మానగాని వెంకన్న, కోశాధికారిగా మేడం కుమార్, కార్యవర్గ సభ్యులుగా పుష్పల రాజు, కుక్క శ్రీను, పులిచేరు రగు, వడ్లకొండ యోగి, కొత్తట్టు శివ, మానగాని సాంబయ్య, కొత్తగట్టు అశోక్, పోసాల సందీప్, మానగాని రాజు, గౌరవ సలహాదారులుగా దేవాండ్ల రాంబాబు, కుక్కల మల్లయ్యలను



ఎన్నుకున్నారు.

**యూత్ కమిటీ....**

అధ్యక్షులుగా కొత్తగట్టు ప్రశాంత్ ఉపాధ్యక్షులు మండల గణేష్, ప్రధాన కార్యదర్శిగా మోటం శివకుమార్, సహాయ కార్యదర్శిగా ఈగ సాయి చరణన, కోశాధికారిగా కరికె రాకేష్, కొత్త గట్టు సాయిరాజ్ ను ఎన్నుకున్నారు.

**మహిళా కమిటీ....**

అధ్యక్షులుగా మానగాని స్వప్న, ఉపాధ్యక్షు లుగా మోటం రజిత, కొత్తగట్టు లావణ్య, ప్రధాన కార్యదర్శిగా జన్ను కళావతి, సహాయ కార్యద ర్శిగా దండు భాగ్య, ఇప్ప పద్మ, కోశాధికారిగా వడ్లకొండ మమతలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ములుకల వినోద సాంబయ్య, గొర్రె నవీన్, డిసి బాబా, వంబి వంశీకృష్ణ, ములకల మనీష్, ఎర్రబెల్లి మల్లయ్య, అనిశెట్టి జీవన్‌కుమార్, సారంగం పాల్గొన్నారు.




## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నర్సంపేట, జనవరి 19, ప్రభాతవార్త

మండలంలోని ముత్తోజి పేట మోరాల మోహన్‌రెడ్డి తండ్రి మోరాల లింగారెడ్డి మృతి చెందగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి స్వప్న దంపతులు మురాల లింగారెడ్డి వారి ఫోటోకు దండ వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ముత్తోజిపేట గ్రామ సర్పంచ్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు తాళ్లపెల్లి రాంప్రసాద్, మండల కోఆప్షన్ ఎండి. చాంద్‌పాషా, గ్రామ పార్టీ అధ్యక్షులు పోశాల లక్ష్మీనారాయణ, గ్రామ ఉపసర్పంచ్ రాయిచెట్టి బుచ్చయ్య, సీహెచ్ రమేష్, గుర్రం శ్రీనివాస్, ఎండి. యాకుబ్‌పాషా, జొన్నలగడ్డ అశోక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలు నర్సరీ కేంద్రాలను సందర్శించిన ఎంపిడివో



చెన్నారావుపేట, జనవరి 19, ప్రభాతవార్త

చెన్నారావుపేట ఎంపిడివో కూచన ప్రకాష్ గురువారం మండలంలోని పలు నర్సరీ కేంద్రాలను సందర్శించారు. ఇందులో భాగంగా మండలంలోని ఖాదర్‌పేట, సూర్యపేటతండా గొల్లభామతండా గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిడివో సిబ్బందికి పలు సలహాలు, సూచనలు అందించారు. నర్సరీ పనులను వేగవంతం చేయాలన్నారు. వెంటనే సీడ్‌డబ్బ్యాంగ్ పనులు పూర్తి చేసి హరితహారానికి మొక్కలను సిద్ధం చేయాలన్నారు. త్వరలోనే జిల్లా అధికారులు నర్సరీ కేంద్రాలను సందర్శిస్తున్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వీరన్న,పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో ర్యాంకు సాధించిన నిహారిక

చెన్నారావుపేట, జనవరి 19, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటకు చెందిన మండల నిహారిక అనే విద్యార్థిని జాతీయ స్థాయి పీహెచ్‌డి ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకు కనబర్చింది. గ్రామానికి చెందిన నిహారిక డిగ్రీతో పాటు బీఎస్సీ అగ్రికల్చర్‌లో పీజీ పూర్తి చేసింది. ఇటీవలే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు జాతీయ స్థాయిలో పీహెచ్‌డి ప్రవేశానికి పరీక్ష నిర్వహించారు. ఇందులో నిహారిక ఆల్‌ఇండియా స్థాయిలో 141వ ర్యాంకు సాధించగా ఓబీసీ విభాగంలో 46వ స్థానంలో నిలిచింది. అంతేగాక సాయిల్ సైన్స్ విభాగంలో నిహారిక మొత్తం ఐదు స్థానాల్లో మొదటి స్థానంలోనే హైదరాబాద్‌లోని ప్రొఫేసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం పరిశోధన విభాగంలో సీటు సాధించినట్లు వారి తల్లిదండ్రులు పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో ర్యాంకు సాధించడం పట్ల విద్యార్థిని తల్లిదండ్రులు శోభ మల్లయ్య దంపతులతో పాటు మిత్రులు, బంధువులు సంతోషం వ్యక్తం చేసి అభినందించారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**●జడ్పీటీసీ గై రుద్రమ దేవి ●ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య ●వెంకటాపూర్ సర్పంచ్ మేడబోయిన అశోక్**



**వెంకటాపూర్, జనవరి 19, ప్రభాతవార్త :** రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వి నియోగం చేసుకోవాలని జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపం చాయతీ ఆవరణలో గురువారం ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, సర్పంచ్ మేడబోయిన అశోక్ లతో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెటి ట దిగ్విజయంగా అమలు చేస్తుందని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 18 సంవత్సరాల పై బడిన వారందరికీ ఆయా గ్రామాల ప్రజలు కంటి పరీక్షలు నిర వ్వహించి అద్దాలను అందిస్తారని, అవసరమైతే కంటి ఆపరేషన్ల నిమిత్తం వరంగల్ లోని రీజినల్ ఐ హాస్పిటల్‌కి రెఫర్ చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. స్థానిక పిహెచ్‌సి వైద్యాది కారి శ్రీకాంత్ మాట్లాడుతూ మొద టి రోజు కంటి వైద్య శిభిరంలో భాగంగా మండలంలో రెండు టీము లు పనిచేయగా మండల కేంద్రంలో 126 మందికి కంటి వైద్య పరీక్షలను నిర్వహించి 33 మందికి కంటి అద్వాలను అందజేశారని అన్నారు. 19 మందికి అవసరమైన కళ్లజోళ్ల కోసం ప్రిస్క్రిప్షన్ రెఫర్ చేశారు. 15 మందికి ఆపరేషన్ అవసరం పడటంతో వరంగల్ ఎంజీఎం ఎదురుగా ఉన్న రీజినల్ ఐ హాస్పిటల్‌కు రెఫర్ చేశారు. దాంతో పాటు పాలంపేటలోని కంటి వైద్య శిభిరంలో 130 మందిని పరీక్షించి 9 మందికి అద్దాలను అందజేశారు. 12 మంది కి ఆపరేషన్ అవసరం పడటంతో రీజినల్ ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు జంగిలి శ్రీలత, పోశాల అనిత, స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, తహసీల్దార్ మంజుల, ఎంపీడీఓ శ్రీనివాస్, వైద్యాధికారులు శ్రీకాంత్, భవ్య, ఎంపీఓ మమత




## తెలంగాణ పీఆర్టీయు డైరీ ఆవిష్కరించిన కలెక్టర్



**ములుగు, జనవరి 19, ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల సమస్యలను నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ ముందుకు సాగుతున్న తెలంగాణ పీఆర్టీయు ఉపాధ్యాయ సంఘం ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య సమక్షంలో డైరీని ఆవిష్క రించారు. ఈ సందర భంగా కలెక్టర్ జిల్లాలో ఉన్న ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల స్థితిగతుల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి మాట్లాడుతూ త్వరలో జరుగుతున్న ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు పారదర్శకంగా నిర్వహించారు. తాడిచెర్ల రవి మాట్లాడుతూ బదిలీల్లో 317 ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా బదిలీ అయిన ఉపాధ్యాయులకు కూడా అవకాశం కలి ్పచేటట్లు చూడాలని విన్నవించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు జ్యోతి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాడిచెర్ల రవి, కార్యవర్గ సభ్యులు పత్తి నటరాజ్, డోలి ప్రశాంత్, మహమూద్ లు పాల్గొన్నారు.

# గట్టమ్మ ఎదురుపిల్ల, ఆలయ శుద్ధి పండగా



**ములుగు, జనవరి 19, ప్రభాతవార్త :** ఆదివాసీ నాయకపోడు ములుగు జిల్లా కొత్త సురేందర్ ఆధ్వర్యంలో ములుగు గట్టమ్మ జాతర వద్ద శుద్ధి పండగ పూజా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సురేందర్ మాట్లా డుతూ ఆదివాసులకు పండుగ దినం అంటే మాఘ శుద్ధ పౌర్ణమి అన్నారు. ఈ మాఘశుద్ధ పౌర్ణమిదినాలలో మాత్రమే ఆదివాసుల జాతరలు దేశంలో ఎక్కడైనా జరుపుకుంటారని అన్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద మహాజాతరను పురస్కరించుకొని ములుగు గట్టమ్మ దేవాలయం ఎదురు పిల్ల పండుగ చేయడం జరుగుతందని తెలిపారు. ఆదివాసీ నాయకపోడు ఘట్టమ్మ శుద్ధి కార్యక్రమం చేస్తారని అన్నారు. ములుగు ఆదివాసీ నాయకపోడు గట్టమ్మ పూజారులుగా మా తాతల తరం నాటి నుండి నేటి వరకు పూజలు కొనసాగిస్తూ ఈ ఎదురు పిల్ల పండగా ను ఈ నెల 25 న బుధవారం రోజున ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. ములుగు ఆదివాసీ నాయకపోడు కులస్తుందరూ కలిసి ఇంటికో బోనం చేసి ఆదివాసీ నాయకపోడు ఆచార సంస్కృతి సంప్రదాయాల ప్రకారం ఇలవేల్పుల లక్ష్మీదేవరతో అంగరంగ వైభవంగా సన్నాయి, మేళాలతో ఈ ఎదురు పిల్ల పండగను నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ పూజలో భాగంగా ఆదివాసీ నాయకపోడు గట్టమ్మ ప్రధాన పూజారి కొత్త సదయ్య, ఉదయాన్నే 5 గంటలకు స్నానం చేసి ఉతికిన బట్టలు ధరించి అమ్మవారికి దీపం ముట్టించి ఉపవాసంతో బోనం వండడం జరుగుతుందని అన్నారు. ఇంటిలో నుండి బోనం ఎత్తుకొని దీపంతో కాళ్లకు చెప్పులు లేకుండా ములుగు గ్రామం నుండి గట్టమ్మ దేవాలయం వరకు రెండు కిలోమీటర్ల దూరం ఉపవాసం అంటూ అమ్మవారికి బోనం వండడం జరుగుతుందని అనా ్నరు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకపోడు గట్టమ్మ ప్రధాన పూజారులు కొత్త సదయ్య, అరిగెల సమ్మయ్య, ఆకుల పుల్లయ్య, కొత్త రమేష్, కొత్త రవి, చిర్ర మహేష్, ఆకుల రాజు, బొట్లపల్లి మల్లయ్య, కొత్త నరేష్, కొత్త నీలయ్య, అచ్చ రాజు, చిర్ర మహేందర్, చిర్ర మురళి, బొడ్డు లక్ష్మి, చిర్ర స్రవంతి, చిర్ర రాణి, కొత్త నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## క్విజ్ పోటీలో ప్రథమం జడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్

**హెచ్.ఎం, విద్యార్థులను అభినందించిన డీఆర్వో రమాదేవి**



**ములుగు, జనవరి 19, ప్రభాతవార్త :** ములుగు జిల్లా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో బాయ్స్ హైస్కూలులో గురు వారం జిల్లా స్థాయి లో జరిగిన క్విజ్ పోటీలలో ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు ఆధ్వర్యంలో జడ్పిహెచ్ఎస్ వెంకటాపూర్ పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి పొందారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు ములుగు డీఆర్వో కూతాటి రమాదేవి, డిసిఈబి చైర్మన్ విజయమ్మ, లయన్స్ క్లబ్ మేనేజ్‌మెంట్ విద్యార్థులను, ప్రధానోపాధ్యాయులు బాబురావులను అభినందించి బహుమతితో పాటు సర్టిఫికేట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ చీకుర్తి రమేష్, పాఠశాల టీచింగ్ స్టాఫ్ ఫిరోజ్, కిరణ్ కుమార్, సాంబయ్య, మహేష్, అంబేద్కర్, శ్రీనివాస్, నాగేందర్, జ్యోత్స్న, రికార్డు అసిస్టెంట్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు ప్రతి ఇంటికి వెలుగు..!!

**-ప్రభుత్వ పథకాలన్ని ప్రతి ఇళ్లు ఉపయోగించుకోవాలి**

**-అన్ని వర్గాల ప్రజలు ఉపయోగించుకుంటే మంచిది**

**-జీవితానికి వెలుగునిచ్చే కంటి వెలుగు**

**-ఎంపీపీ బొంది వాణిశ్రీ, సర్పంచ్ సునీల్ దొర**



**తాడ్వాయి ప్రభాతవార్త :** కంటి వెలుగు ప్రతి ఇంటికి వెలుగు ఇస్తుందని, ఈ పథకాన్ని ప్రజ లందరూ సద్వి నియోగం చేసు కోవాలని తాడ్వాయి ఎంపీపీ బొంది వాణీశ్రీ అన్నారు. స్థానిక సర్పంచ్ ఇర్పా సునీల్ దొర అధ్యక్షతన కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. తాడ్వాయి గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తాడ్వాయి, ఇందిరనగరం, నర్సిం హపురం, ఎస్టీకాలనీ, ఎస్సీకాలనీ గ్రామాల ప్రజలు పాల్గొనానరు. తాడ్వా యి ఆసుపత్రి, కాటపురం ఆసుపత్రి జిల్లా వైద్యధికారి ఆలం అప్పయ్య, ఐటిడిఏ డిప్యూటి డిఎంఅండ్‌హెచ్ఓ క్రాంతికుమార్ పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రజలందరూ.. కంటి వెలుగు పథకాన్ని ఉపయోగించుకున్నట్లయితే బాగుం టుంది అన్నారు. సీఎం కేసీఆర్ ప్రజలకోసమే ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారు అన్నారు. ప్రతి గ్రామానికి వైద్యులు వస్తారని, తప్పకుండా దృష్టి లోపం ఉన్నవరంతా వెళ్లి చూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ప్రసాద్, ఎంపీవో శ్రీధర్‌రావు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మినీ జాతర పనులు ఆలస్యం చేయకండి..!

**-భక్తుల రద్దీ పెరుగినందున పనులు కష్టంగా ఉంటాయి**

**-ఐటిడిఏ పీవో అంకిత్ అసంతృప్తి**



**తాడ్వాయి ప్రభాతవార్త:** మీని మేడారం జాతర పనులను ఆలస్యం చేయవద్దని భక్తుల రద్దీ పెరిగినందున ఇబ్బందులు ఏర్పాడుతున్నాయని ఐటిడిఏ పీఓ అంకిత్ అన్నారు. గురువారం రోజున మేడారం సందర్శించి ఆయా శాఖల అధికారులతో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తుల రద్దీ పెరిగినందున పనులు కష్టంగా ఉంటాయి అన్నారు. 10 రోజుల గడువులో ఏడు శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులు ఎలా చేస్తారని ప్రశ్నించారు. అంతేకాకుండా ఎక్కడా చూసిన పనులే కానవస్తాలేవని అగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తుగానే నిధులు విడుదల చేసినప్పటికి ఏడు శాఖల అధికారులు పనులు ప్రారంభించడంలో నిర్లక్ష్యం ఎందుకో అన్నారు. జనవరి 15 లోపల పనులు ప్రారంభించాలని పదేపది చెప్పినప్పటికి అధికారులు సర్దిపెట్టకపోవడం అంతర్యం ఏమిటి అన్నారు. మేడారం జాతర పరిసరాలలో పనులు మాత్రం ఏమాత్రం కానరావడంలేదు అనానరు. దీనిబట్టి చూస్తే కరెంట్ అధికారులు, ఎండోమెంట్ అధికారలు మాత్రమే వారివారి పనులను చేస్తున్నారు అన్నారు. పనులు ప్రారంభించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు ప్రారంభించి జనవరి 25 లోపలే పూర్తి చేయాలని ఆదేశించినప్పటికి ఇంకా పనులు ప్రారంభించకపోవడం విడ్డురంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, డీపీవో వెంకయ్య, ఐటీడీఏ ఈఈ హేమలత, బి.నవీన్, పంచాయతీ రాజ్ శాఖ, నీటిపారుదల శాఖ, కరెంట్ శాఖ అధికారులు, దేవదాయ శాఖ అధికారులు, సమ్మక్క సారలమ్మ పూజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐహెచ్ఆర్సీ జిల్లా అధ్యక్షుడిగా బానోతు వెంకన్న



**ములుగు, జనవరి 19, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ ములుగు జిల్లా అధ్యక్షునిగా బానోతు వెంకన్న నియామకమయ్యారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన బానోత్ వెంకన్నను జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లా అధ్యక్షునిగా నియమించినట్లు జాతీయ మానవ హక్కుల కమీషన్ అధ్యక్షులు షేక్ గౌస్ తెలిపారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ మానవ హక్కులకు ఎటువంటి భంగం కలుగకుండా తోడ్పడతానని, మానవ హక్కుల పరిరక్షణ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ అధ్యక్షుడు షేక్ గౌస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**రాయపర్తి, జనవరి 19, ప్రభాతవార్త**

కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శమని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బి. గోపితో కలిసి ప్రారంభించారు. అనంతరం స్థానిక సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధత్వ రహిత తెలంగాణనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్కరు కంటి సమస్యతో బయపడొద్దనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసిఆర్ కంటి వెలుగు పథకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కళ్యాణలక్ష్మి, రైతు బంధు, రైతు భీమా, 24 గంటల ఉచిత కరెంటు, త్రాగునీరు, సాగు నీరు, కంటి వెలుగు లాంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మహానుభావుడు సీఎం కేసిఆర్ అని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాలని కోరారు. కంటి పరీక్షల అనంతరం వారికి అవసరమైన కల్ల జోడులను ప్రభుత్వమే ఉచితంగా ఇస్తుందని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిదులు గ్రామంలోని ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకునేలా చూడాలని అన్నారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో వెంకటనారాయణ, అడీషనల్ డైరెక్టర్ పుష్ప, పంచాయతీ అధికారి కల్పన, స్పెషల్ ఆఫీసర్ నరేష్‌కుమార్‌నాయుడు, జడ్పిసిఈవో సాహితిమిత్ర, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జెడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రాంచంద్రారెడ్డి, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





# టెక్నికల్ విద్యార్థులకు ఫిబ్రవరి 11 నుండి పరీక్షలు

**భూపాలపల్లి, జనవరి 19, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో టెక్నికల్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు ఫిబ్రవరి 11 నుండి 14 వరకు వార్షిక పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి బానోతు జుమ్మునాయక్ తెలిపారు. డ్రాయింగ్ లోయర్ గ్రేడ్, హైయర్ గ్రేడ్, టైలరింగ్ మరియు ఎంబ్రాయిడరి కోర్సుల విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు, తిరిగి రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించటం జరుగుతుందని అన్నారు.

# క్రీడలు దేహ దారుఢ్యం, మానసికోల్లాసానికి దోహదం చేస్తాయి

## జిల్లా అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్



**ములుగు, జనవరి 19, ప్రభాతవార్త :**

ములుగు మండలంలోని జాకారం గ్రామంలో గత 15 రోజులుగా ఉమ్మడి వరంగల్ 45 మ్యాచ్‌లు విరామం లేకుండా ఆడారు. ఈ స్మారక టోర్నమెంట్ గెలుపొందిన విన్నర్, రన్నర్లకు గురువారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ స్మారక టోర్నమెంట్‌లో గెలుపొందిన విన్నర్, రన్నర్లకు గురువారం జిల్లా అడిషనల్ కలెక్టర్ వై. వి గణేష్, ఎస్పీ లక్ష్మారెడ్డి, రత్న హోటల్ యజమాని ముప్పిడి శ్యాం సుందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా యూత్ నాయకులు, ఎమ్మెల్యే సీతక్క తనయుడు సూర్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఫైనల్ మ్యాచ్ లో మొదటి స్థానంలో నిలిచిన ములుగు అఫ్రోజ్ 11 టీంకు మెమొంటో తో పాటు రూ. 20 వేల నగదు బహుమతిని బాదం ప్రవీణ్ అదనపు కలెక్టర్ లతో కలిసి అందించారు. రెండవ స్థానంలో నిలిచిన ములుగు ఆదర్శ యూత్‌కు మెమొంటో తో పాటు రూ. 10 వేలు నగదును రత్న హోటల్ యజమాని ముప్పిడి శ్యాం సుందర్ రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి చేతుల మీదుగా అందించారు. మ్యాన్ ఆఫ్ ది టోర్నీ సురేష్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లను కార్తీకులకు సీనియర్ జర్నలిస్టు పిట్టల మధుసూదన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గండ్రత్ దామోదర్, ఎండీ. లాల్ పాషా, ఉపసర్పంచ్ ఈర్ల ప్రశాంత్, వార్డు సభ్యులు రాణా ప్రతాప్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు పేదల జీవితాల్లో కాంతి వెలుగులు

**ఖిలావరంగల్, జనవరి 19, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ 36వ డివిజన్ చింతల్ లోని కమ్యూనిటీ హాల్‌లో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రేటర్ వరంగల్‌మహానగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పేదల కష్టసుఖాలు తెలిసిన నాయకుడిగా, పేదవారికి ముఖ్యంగా ఉచిత వైద్యం విద్య అందించాలనే సంకల్పంతో కంటి వెలుగు పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సయ్యద్ మసూద్, డివిజన్ ప్రెసిడెంట్ ఎల్లుగొండ యాకయ్య, కో ఆర్డినేటర్ సంపత్ రెడ్డి, ఆఫీసర్ రాజునాయక్, డాక్టర్లు మోహన్, దిలీప్, ఆరీపీలు, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, ముఖ్య నాయకులు, స్థానిక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పోరేటర్

**పోచమ్మమైదాన్, జనవరి 19, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టినటువంటి కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని 26వ డివిజన్‌కార్పోరేటర్ బాలిన సురేష్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కంటి వెలుగు వైద్య శిబిరంలో స్థానిక ప్రజలకు కంటి పరీక్షలు చేయించి కంటి అద్దాలు కూడా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుర్గేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ ఎలకంటి సతీష్, డివిజన్ ప్రెసిడెంట్ సోమరాతి విజయ్ భారత్, కూచన క్రాంతి కుమార్, కంటి వెలుగు క్యాంప్ ఇంచార్జ్ డాక్టర్ ఎస్ రజితదేవి, ఏఈ ఎండీ హబీబుద్దీన్, ఎండీ మసూద్ అలీ హెల్త్ సూపర్వైజర్ ఆర్ అరుణ, ఎ. మంగా ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, ఆర్పీలు అంగన్వాడీ టీచర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# కంటివెలుగు శిబిరం ప్రారంభించిన మంత్రి

**కొడకండ్ల, జనవరి19 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్య అతిథిగాహాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ పేదలకు ఏది అవసరమో దానిపై సీఎం కేసిఆర్ దృష్టిపెడతారని, కంటిసమస్యలతో నేడు ఎన్నోబాధలుపడుతున్న నిరుపేదలకు కంటివెలుగు కార్యక్రమం ద్వారా మెరుగైన వైద్యం అందించాలన్నదే సీఎం కేసిఆర్ లక్ష్యం అన్నారు. కంటివెలుగు శిబిరంలో మంచి పరికరాలు ఉన్నాయని, కంటిసమస్యతో బాధపడుతున్న వారికి వైద్యులు పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు ఉచితంగా అందిస్తారని, ఒకవేళ అందుబాటులో లేని కంటి అద్దాలు ఆర్డరుపై కేవలం పదిరోజుల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు సిందె రామోజీ, స్థానిక సర్పంచ్ మందుల శిరీష మల్లేశ్, ఎంపీపీ ధరావత్ జ్యోతి రవీంద్రనాయక్, జడ్పీటీసీ కేలోత్ సత్తెమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము, మండలసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పసునూరి మధు, ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ అందె యాకయ్య, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన జడ్పీచైర్మన్

**చిల్పూర్, జనవరి19 ప్రభాతవార్త :**

మండలంలోని నష్కల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. అనంతరం కంటిపరీక్షలు చేసుకున్నారు. ఈసందర్భంగా జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసిఆర్ ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్యులు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ స్వప్న వెంకటేశ్, ఎంపీటీసీ శిరీష, తహసీల్దార్ విమల, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీవో మధు, వైద్యాధికారి మౌనిక, మల్కాపూర్, పీహెచ్‌సీ వైద్యులు రాజమౌళి, గ్రామసెక్రటరీ, గ్రామశాఖ అధ్యక్షుడు ఆరూరి స్వామిదాసు, ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

**శ్రీపతిపల్లిలో కంటివెలుగు శిబిరం ప్రారంభించిన ఎంపీపీ..:**

మండలంలోని శ్రీపతిపల్లి గ్రామ మహిళ కమ్యూనిటి హాల్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్యశాఖ ద్వారా శ్రీపతిపల్లి గ్రామం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు శిబిరంను ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత బాలరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మారబోయిన ఐలమ్మ, ఎల్లయ్య, చిల్పూర్ మండల కోఆర్డినేటర్ పోలెపల్లి రంజిత్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కంకటి రవీందర్, మాలోతు రమేష్‌నాయక్, మార్కెట్ డైరెక్టర్ రంగుహరీష్, బత్తుల రాజన్‌బాబు, తీగల మహేందర్, శ్రీపతిపల్లి ఉపసర్పంచ్ గొంగిడి అనురాధ, గడ్డమీది వెంకటస్వామి, లింగంపల్లి సర్పంచ్ రవీందర్, రచ్చరవి, మాటూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.







# అంధత్వం లేని ఆరోగ్య తెలంగాణే లక్ష్యం

## కంటి వెలుగుతో ప్రతి కంటిలో కాంతి వెలుగులు

## వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలు అనేక సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. అంధత్వ రహిత తెలంగాణే ప్రభుత్వ లక్ష్యంగా. కంటి వెలుగు కార్యక్రమం రెండవ విడత గురువారం ఉర్సు లోని సీఆర్‌సీ భవన్‌లో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, కార్పొరేటర్లతో కలిసి ప్రారంభించారు. మొదటగా కంటి వైద్య నిపుణులు ఎమ్మెల్యేకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ కంటి చూపు మందగించినా దవాఖానాకు పోలేక మందగించిన చూపు తో బాధపడుతున్న పేదలకు వృద్ధులను కంటి వెగులుతో ఆదుకునేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అవసరమైన వారందరికీ శస్త్రచికిత్స తోపాటు కంటి అద్దాలను అందిస్తున్నామన్నారు. 2018లో కంటివెలుగు కార్యక్రమానికి సీఎం కేసీఆర్ స్వీకారం చుట్టారని బుధవారం ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, జాతీయ నాయకుల చేతుల మీదుగా రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం సంతోషకరమన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో కంటివెలుగు ఆసరా, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, ఒంటరి మహిళలకు పెన్షన్ లాంటి అనేక గొప్ప సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నారని సీఎం కేసీఆర్ నాయకత్వం, మంత్రి కేటీఆర్ మార్గనిర్దేశనంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ రూపురేఖలు మారుతున్నాయని దేశంలో ఎక్కడా లేని విధంగా మల్టీ సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్, అధునాతన హంగులతో నూతన బస్‌స్టేషన్ నిర్మాణం, మరెన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని కంటివెలుగు కార్యక్రమం ద్వారా కంటిచూపు సరిగాలేని నిరుపేదలందరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. తాను కూడా తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న కంటి అద్దాలను కంటి పరీక్షలు చేసుకొని తీసుకున్నానని, కంటి అద్దాలను అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు మా నియోజకవర్గం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్‌కుమార్ జోషి, ఆకుతోట తేజస్వినీ శిరీష్, కావటి కవిత, బాలిన సురేష్, ముష్కమల్ల అరుణ సుధాకర్, బోగి సువర్ణ సురేష్, చింతాకుల అనిల్, వస్కుల బాబు, డివిజన్ అధ్యక్షులు ఆర్పీలు, అంగన్వాడీలు, వైద్య అధికారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.








## నడికూడలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

**నడికూడ, ప్రభాతవార్త:**
నడికూడ మండల కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమం సర్పంచ్ ఊర రవిందర్‌రావు ఆద్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ముఖ్య అతిదులుగా ఎంపిపి మచ్చ అనసూర్య హాజరయి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కంటి సమస్యలు ఉన్న వారికి ఉచితంగా పరీక్షలు చేసి కళ్ళజోళ్ళు అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అప్పం చేరాలు, ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్, , స్పెషల్ డాక్టర్ వెంకటనారాయణ, అప్తలాజిస్టు బాలక్రిష్ణ, డా, ప్రదీప్, డా. బాలక్రిష్ణ, ఏఎన్ఎమ్ విజయలక్ష్మి, గ్రామ కార్యదర్శి సందీప్, గ్రామ బీఆర్ఎస్ నాయకులు వీరమల్ల మల్లారెడ్డి, వార్డు సభ్యుడు రాజు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సమక్షంలో పలువురు చేరిక



**ఐనవోలు, జనవరి19, ప్రభాతవార్త**
మండలంలోని కక్కిరాలపల్లి గ్రామంలో వివిధ పార్టీల నుండి సుమారు 20మంది కార్యకర్తలు హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపి పార్టీలో గురువారం చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ముందుగా వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు తల్లి లక్ష్మి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీలో చేరిన వారిలో గూబ దేవేందర్, కాటబోయిన మహేందర్, పొన్నం రాజు, కాటబోయిన దిలీప్, కె. కళాదర్, తోట రవి, దండు శ్రీను, కె. రమేష్, దండు రాజు, కె. సందీప్, కె. దేవేందర్, కె. వినోద్, పొన్నం మురళి, కె. వంశీ, కె. ఎల్లయ్య, కె. కుమారస్వామి, కె. వెంకటేశ్వర్లు, కె. సురేష్, కె. నరేష్, జి. కుమారస్వామి, కె. కృష్ణ ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యేను పార్టీ నాయకులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ, వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, నియోజకవర్గ కన్వీనం ముత్తిరెడ్డి కేశవరెడ్డి, బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ గుండపు యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు

**ఐనవోలు, జనవరి19, ప్రభాతవార్త**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు కోరారు. గురువారం ఐనవోలు, కొండపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ మార్నేని మధుమతి, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులకు, సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తంపుల మోహన్, సర్పంచ్‌లు జన్ను కుమారస్వామి, కట్కూరి రాజమణిబెన్‌సన్, ఎంపీటీసీ కొత్తూరి కల ్వన మధుకర్, ఎంపీడీవో వెంకట రమణ, ఎంపీవో రఘుపతిరెడ్డి, ఉప సర్పంచ్‌లు అడ్డగుడి సతీష్, సంపత్‌రావు, దర్గా సొసైటీ వైస్ చైర్మన్ మాదాసు బాబు, వైద్యాధికారులు శ్రీనివాస్, సుభాష్, మండల స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వర్‌రావు, సిహెచ్ఓ సునంద, పిహెచ్ఎన్ సరస్వతి, హెచ్ఈవో రాజేంద్ర ప్రసాద్, హెచ్‌వి కమలగ్రేస్, ఓప్తోమెట్రిస్ట్ అనూష, ఫార్మసిస్ట్ స్వరూప, రాణి, హెల్త్ అసిసె ్టంట్ సతీష్ చారీ, ఏఎన్ఎంలు, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

## డిసిసిబి చైర్మన్‌కి ఎమ్మెల్యే పరామర్శ



**ఐనవోలు, ప్రభాతవార్త**
ఉమ్మడి వరంగల్ జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్‌రావుకి ఇటీవల మల్లన్న జాతరలో ప్రమాదవశాత్తు కుడి కాలికి గాయమై విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అరూరి రమేష్, రాష్ట్ర రుణ విమోచన సమితి చైర్మన్ నాగుర్ల వెంకన్న గురువారం ఐనవోలులోని మార్నేని నివాసానికి చేరుకొని ఆయనను పరామర్శించారు. ప్రమాదం జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కలిసిన వారిలో జడ్పీటీసీ మార్గం బిక్షపతి, మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లిశంకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్, నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్, మండల యూత్ అధ్యక్షులు మరుపట్ల నరేష్, ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు దుప్పెల్లి కొమురయ్య, సురేష్, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## నిఘానేత్రాలను ప్రారంభించిన ఎమ్మెల్సీ

### పాల్గొన్న స్థానిక కార్పోరేటర్ సీఐ

**పోచమ్మమైదాన్, జనవరి 19, ప్రభాతవార్త**



గ్రేటర్ వరంగల్ 33వ డివిజన్‌లో మహాత్మగాంధీ పరపతి సంఘం ఆధ్వర్యంలో 32 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా గురువారం వీటి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బండా ప్రకాష్, మిల్స్ కాలనీ సీఐ ముష్క శ్రీనివాస్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా డివిజన్‌కు ఎంతో మేలు చేకూరుతుందని తద్వారా సులువుగా నేరాలను అరికట్టవచ్చుని సీసీ కెమెరాలు ఉండడం వల్ల నేరాలు, దొంగతనాలు చాలావరకు అరికట్టవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పూజారి సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శి ముష్కమల్ల సుధాకర్, సంఘ సభ్యులు మంద వెంకటేశ్వర్లు, పులిశేని జగదీశ్వర్, పాలకమండలి సభ్యులు, కార్యవర్గం, ముఖ్య నాయకులు, స్థానిక పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.


## మిత్రుడి కుటుంబానికి అండగా స్నేహితులు

**భీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 19:**
మండలానిక చెందిన లావుడియా వెంకన్న ఇటీవల మృతి చెందిన సంధర్బంగా తన చిన్ననాటి స్నేహితులు వారి కుటుంబానికి తోడుగా నిల్చున్నారు, స్నేహితులు కలిసి వారి కుటుంబానికి 26వేల ఆర్ధిక సహాయంతో పాటు బియ్యాన్ని అంద జేశారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి తమ సాయ శక్తులా ఆదుకుంటామని ఈ సంధర్బంగా వారు హామీ ఇచ్చారు.



## కంటి వెలుగు పథకం పేదలకు వరం

**పోచమ్మమైదాన్, జనవరి 19, ప్రభాతవార్త**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు రెండో విడత కార్యక్రమాన్ని గ్రేటర్‌వరంగల్ మహానగరం 22, 12వ డివిజన్‌లలోని ఇన్నర్‌వీల్ క్లబ్, దేశాయిపేట ఆరోగ్యకేంద్రం ప్రాంగణంలో కార్పొరేటర్లు బస్వరాజు కుమారస్వామి, కావటి కవిత డివిజన్‌లో కంటి వెలుగు శిభిరాలను రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకొని ఉచిత కంటి పరీక్షలు చేసి కంటి అద్దాలను ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ భరత్ కుమార్, డాక్టర్ గంగుల ఆకాంక్ష, స్వాతి, జీడబ్ల్యూఎంసీ అధికారులు, సిబ్బంది, మట్టేవాడ సీఐ సీహెచ్ రమేష్, డివిజన్ అద్యక్షులు సోలా రాజు, వైద్య సిబ్బంది సూపర్వైజర్ జన్ను కొర్నెల్, ఏఎన్ఎంలు ఆర్పీలు, ఆశాలు, అంగన్వాడీ టీచర్లు, డివిజన్ల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# మన రాష్ట్రం గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు కావాలి

**- కంటివెలుగు గురించి విస్తృత ప్రచారం చేయాలి - ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**



**స్టేషన్‌ఘన్‌పూర్‌లో, జనవరి19 ప్రభాతవార్త :**

సీఎం కేసీఆర్ రాజకీయ కోణంలో కాకుండా ప్రజల క్షేమంకొరకు దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేపడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య తెలిపారు. గురువారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ టి.సురేష్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మన రాష్ట్రాన్ని అంధరహిత రాష్ట్రంగా చేయడమే సీఎంకేసీఆర్ లక్ష్యం అని అన్నారు. ప్రతి గ్రామంలో కంటివెలుగు శిబిరాల ఏర్పాటు ఉంటుందన్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు అంకిత భావంతో పనిచేయాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్ద ఐ స్క్రీనింగ్ పథకం కాబట్టి దీనిని దిగ్విజయం పూర్తిచేస్తే గిన్నిస్ బుక్ ఆఫ్‌రికార్డ్స్ నందు మన రాష్ట్రం నమోదు అవుతుందన్నారు. దేశంలో అందరికి కనువిప్పు కలిగేవిధంగా కంటివెలుగు కార్యక్రమం పూర్తిచేస్తే గుర్తింపు తప్పక వస్తుందన్నారు. సిబ్బందికి మధ్యాహ్న భోజనం అందించడానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా తాటికొండ గ్రామ ఉపప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో, ఇప్పగూడెం ఉప ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాకరవి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్ శిబిరంలో 170, తాటికొండ ఉపకేంద్రంలో 170, ఇప్పగూడెం ఉపకేంద్రంలో 138కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుధీర్ వివరించారు. వందరోజుల్లో విడతల వారిగా మండలంలోని అన్నిగ్రామాలలో కంటివెలుగు శిబిరాల ఏర్పాటు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, డీఎల్‌పీవో వెంకటప్రసాద్, డీసీహెచ్‌ఎస్ సుగుణాకర్‌రాజు, డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధీర్, ఇన్‌చార్జి ఎంపీడీవో కృష్ణ, వైద్యాధికారులు విజయ్‌కిరణ్, ప్రణీత, సిహెచ్‌వో వెంకటస్వామి, కిషన్‌రావు, హెల్త్‌సూపర్‌వైజర్ రమన; ఈవో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, శేఖర్, ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# కంటివెలుగు శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే



**లింగాలఘణపురం, జనవరి19 ప్రభాతవార్త :**

లింగాలఘణపురం మండలకేంద్రంలో, నెల్లుట్ల గ్రామంలోని జడ్పీ పాఠశాలలో లింగాలఘణపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో రెండవ విడత కంటివెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కంటివెలుగు శిబిరంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ని ఎమ్మెల్యే సందర్శించి కంటి పరీక్షలకోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో నెల్లుట్ల గ్రామంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, లింగాలఘణపురం మండల కేంద్రంలో సర్పంచ్ సాధం విజయమనోహర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్, ఎమ్మార్వో అంజయ్య, స్పెషల్ ఆఫీసర్ లత,నియోజకవర్గ వర్క్స్ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, భాగ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మార్కెట్ డైరెక్టర్లు, పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, సంబంధిత శాఖల అధికారులు, ఉద్యోగులు, మహిళ నాయకులు పాల్గొన్నారు.

# కంటివెలుగు కార్యక్రమం ఒక వరం



**దేవరుప్పుల, జనవరి19 ప్రభాతవార్త :**

కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి కంటివెలుగు కార్యక్రమం ఒక వరంలాంటిదని ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, జడ్పీటీసీ పల్లాభార్గవి సుందర్‌రాంరెడ్డి అన్నారు. దేవరుప్పుల మండలకేంద్రంతోపాటు ధర్మపురం గ్రామంలో గురువారం రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, జడ్పీటీసీ పల్లాభార్గవి సుందర్‌రాంరెడ్డి, గ్రామసర్పంచ్ ఈదునూరి రమాదేవి నర్సింహారెడినడ, ఎంపీటీసీ తోటకూరి రేణుక కిష్టయ్య ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు తీగల దయాకర్‌గౌడ్, వైద్యాధికారి డాక్టర్ రవిరాథోడ్, స్పెషల్ ఆఫీసర్ డీఈవో కె.రాము, జిల్లా సివిల్‌సప్లయ్ అధికారి సంధ్యారాణి, కంటి వెలుగు క్యాంప్ ఇన్‌చార్జి డాక్టర్ ఏల అనిల్‌కుమార్, ఎంపీడీవో తాటి సురేష్‌కుమార్, మండల రైతుసమితి అధ్యక్షులు ఈదునూరి నరసింహారెడ్డి, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల భిక్షపతి, ఉపసర్పంచ్ తోటకూరి దశరథ, గ్రామపార్టీ అధ్యక్షుడు లొడంగి వెంకటేశ్వర్లు, మండల సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య, తోటకూరి కిష్టయ్య, వార్డుసభ్యులు తోటకూరి రామచందర్, నాయకులు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి**



**జనగామ టౌన్, జనవరి19 ప్రభాతవార్త :**

కంటివెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పిలుపునిచ్చారు. జనగామ పట్టణంలోని 1, 5వ వార్డులో రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అంధత్వ నివారణలో భాగంగా ప్రతీ ఒక్కరు 18సంవత్సరాలు పైబడిన వారు తప్పకుండా కంటివెలుగు శిబిరంలో పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరం అయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం వారు ఇచ్చే ఉచిత కళ్ల జోడును అందచేస్తారని తెలిపారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పోకల జమున లింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, డీసీపీ సీతారాం, ఆర్డీవో సిహెచ్. మధుమోహన్, మున్సిపల్ కమిషనర్ జె.రజిత, తహసీల్దార్ రవీందర్, అధికారులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జనగామ వార్త



## మాంగళ్య గార్డెన్‌ను ప్రారంభించిన మంత్రి దయాకర్‌రావు



**పాలకుర్తి, జనవరి19 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలోని పాలకుర్తి ఘన్‌పూర్ రోడ్డుకు జీడీ మనోహర్ కళ దంపతులు నూతనంగా నిర్మించిన మాంగళ్య గార్డెన్ ఫంక్షన్‌హాల్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## కంటివెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**రఘునాథపల్లి, జనవరి19 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం రఘునాథపల్లి మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కమ్యూనిటిహాల్‌లో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రోజుకు 200మందికి పరీక్షలు నిర్వహించాలని ఆయన వైద్యులను కోరారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు కలిసికట్టుగా పనిచేసి కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం అజయ్, స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్, ఎంపీపీ మేకల వరలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్, మండల ప్రత్యేక అధికారి కిరణ్‌కుమార్, వైద్యాధికారి కమల హాసన్, దివ్య, శ్రీతేజ, ఎంపీడీవో హాసీన్, బీఆర్‌ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు వారాల రమేష్, ముసిపట్ల విజయ్, మండల కోఆర్డినేటర్‌లు నామాల బుచ్చయ్య, మడ్లపల్లి సునీత, మమత, రమ్యతోపాటు ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్యబృందం తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కడియం



**జఫర్‌గడ్, జనవరి19 ప్రభాతవార్త :**

మండలంలోని ఉప్పుగల్ గ్రామ శివారులోగల మాచిరెడ్డి గూడెం గ్రామానికిచెందిన గాదెపాక కొమురమ్మ అనారోగ్యంతో మృతిచెందగా మృతురాలు కుటుంబాన్ని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పరామర్శించారు. ఈసందర్భంగా కొమురమ్మ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందచేశారు. ఆ కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో గాదెపాక సువర్ణ అయోధ్య, టీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు రాజేష్‌నాయక్, ఎంపీటీసీ దేవేందర్‌నాయక్,కడియం యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలి

### -ఏఎమ్మార్ అధికారులకు భూనిర్వాసితుల వినతి



**మల్హర్‌రావు, జనవరి 19, ప్రభాతవార్త**
మండలకేంద్రమైన తాడిచర్లలో టియస్ జెన్కో బ్లాక్-1 ఓసిపిలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలని కాపురం, తాడిచర్ల భూనిర్వాసితుల కమిటీ అధ్యక్షుడు దండు రమేష్ ఆధ్వర్యంలో గురువారం తాడిచర్ల ఏఎమ్మార్ సంస్థ పిఆర్ఓ మల్లేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. టిఎస్ జెన్కో గని కింద భూములు కోల్పోయిన నిర్వాసితులు, గ్రామస్థులకు ఉద్యోగాలు కల్పిస్తామని గని ప్రారంభ సమావేశంలో నిర్వాసితులకు హామీ ఇచ్చారని ఒకవేళ యజమాని ఉద్యోగం చేయలేని స్థితిలో ఉంటే వారు చూపించిన వారికి అఫిడావిట్ పద్ధతిలో ఉద్యోగం కల్పించే విధంగా 15-12-2017న తాడిచర్ల-కాపురం గ్రామాల నిర్వాసితులతో కలిసి బొగ్గు తవ్వకాలు చేపడుతున్న ఏఎమ్మార్ ప్రాజెక్టు హెడ్‌తో చర్చించి మౌళిక ఒప్పందం కుదుర్చుకొని మైన్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 14లిస్టులో భూనిర్వాసితులకు వారు చూపించిన వారికి ఉద్యో గాలు కల్పించి ఇప్పుడు ప్రకటించిన 15,16వ లిస్టులో కేవలం స్థానికులకు తహశీల్దార్ కార్యాలయంలో నివాస ధృవీకరణ ప్తరం తెస్తేనే ఉద్యోగంలోకి తీసుకుంటామని సరికాదన్నారు. నిర్వాసితుడు ఉద్యోగం చేయలేని పరిస్థితిలో ఉండి ఉంటే అతను చూపించిన వారికి సైతం అఫిడావిట్ పాత విధానం ద్వారా ఉద్యోగం కల్పించాలని అలాగే టియస్ జెన్కో బొగ్గుగని కింద గుంట భూమి కోల్పొయిన వారికి సైతం న్యాయం చేసి విడతల వారీగా ఉపాధి చూపించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో భూనిర్వాసితుల కమిటీ ప్రధాన కార్యదర్శి అక్కపాక సమ్మయ్య, నిర్వాసితులు ఇందారపు చంద్రయ్య, అర్ని సత్యనారాయణ, బొబ్బిలి రాజు గౌడ్, రావుల ఆంజనేయులు, కుంట సదానందం, కేసారపు చంద్రయ్య, నారుమళ్ల రాజయ్య, తాండ్ర సదానందం, ఇందరాపు ప్రభాకర్, దుర్గాప్రసాద్, మొగిలి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి



**గణపురం, జనవరి 19, ప్రభాతవార్త**
మండలంలోని బసవరాజుపల్లి గ్రామానికి చెందిన అంబటి మల్లయ్య(60) గురువారం విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం..మల్లయ్య వ్యవసాయ పొలం సీజన్ కావడంతో తన పొలాన్ని నీటితో తడపడానికి వెళ్లి మోటర్ వైర్లను సరి చేస్తున్న క్రమంలో విద్యుత్ వైర్ ఫెయిల్ అయి ఉండడంతో మల్లయ్యకు షాక్ కొట్టగా గమనించిన స్థానికులు మల్లయ్యను ఆసుపత్రికి తరలించడంతో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఉన్నత శిఖరాలను చేరుకోవాలి



**మొగుళ్లపల్లి, జనవరి 19, ప్రభాతవార్త**
క్రీడలతో పాటు చదువుల్లో రాణిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకొని తల్లి దండ్రుల కలలు నిజం చేయాలని జెడ్పీటీసీ జోరుక సదయ్య విద్యార్థులకు సూచించారు. మండలంలోని మొట్లపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు గన్నరావు దివ్య, జన్నె సిద్దులు రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ జట్టుకు ఎంపికై విజయవాడలో జరిగిన సౌత్‌జోన్ నేషనల్‌లో జూనియర్ మహిళల, పురుషుల రాష్ట్ర జట్టుల తరపున ఆడినట్లు తెలిపారు. వీరిని జెడ్పీటీసీ జోరుక సదయ్య, పిఏసిఎస్ ఛైర్మన్ సంపెల్లి నర్సింగరావు, ఎంపిడిఓ కృష్ణవేణి, సర్పంచ్ నరహరి పద్మ-వెంకట్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర జట్టు తరపున ఆడడం మండలానికి గర్వకారణమని అన్నారు. ఈకార్యక్రమంలో పిఈటి రాజయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం



**మొగుళ్లపల్లి, జనవరి 19, ప్రభాతవార్త**
మండలకేంద్రంతో పాటు మొట్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిభిరాలను జెడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపిపి యారా సుజాత-సంజీవరెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ సంపెల్లి నర్సింగరావు, స్పెషల్ ఆఫీసర్ సునీత కలిసి గురువారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ కృష్ణవేణి, సర్పంచ్‌లు మోటే ధర్మారావు, నరహరి పద్మ-వెంకటరెడ్డి, వైద్యాధికారిణీ డా.నాగరాణి, ఆప్తమాలజిస్ట్ రంజిత్, సిహెచ్ఓ వెంకటస్వామి, డాక్టర్‌లు రమ, సంధ్య, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ, ఐకేపి విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

## మండల ఉపాధ్యక్షుడు నియామకం



మొగుళ్లపల్లి, జనవరి 19, ప్రభాతవార్త
బిజేపి మండల ఉపాధ్యక్షునిగా ఇస్సిపేట గ్రామానికి చెందిన పెండ్లి మల్లారెడ్డిని నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు చేవ్వ శేషగిరి యాదవ్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ..తనపై నమ్మకంతో మండల పార్టీ ఉపాధ్యక్షునిగా నియమించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీపీ



**బచ్చన్నపేట, జనవరి19 ప్రభాతవార్త :**
పేద ప్రజలకు సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని ఎంపీపీ భావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు అన్నారు. బుధవారం మండలంలోని వీఎస్ఆర్ నగర్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం అందచేశారు. ఈసందర్భంగా కట్కూరు గ్రామానికిచెందిన గుడిశె ఓజకు రూ.16వేలు, వీఎస్ఆర్ నగర్‌కు చెందిన గొడుగు నర్సయ్యకు రూ.60వేలు విలువైన చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో వీఎస్ఆర్ నగర్ సర్పంచ్ కోనేటి స్వామి, ఏదు సత్యనారాయణ, పోలోజు రామబ్రహ్మం, ఎర్రమల్లయ్య, బొడ్డు యాదయ్య, చావన్ జైహింద్, రెడ్డం గోవర్ధన్, బండి సంజీవరెడ్డి, ముశిని బాబు, అయ్యాలం, కోనేటి నరేష్, గొడుగు సతీష్ పాల్గొన్నారు.

## వేమన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజాకవి వేమన జయంతి వేడుకలు

**బచ్చన్నపేట, జనవరి19 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో వేమన ఫౌండేషన్-అనంతపురం ఆధ్వర్యంలో వేమన పద్యాల పోటీ నిర్వహించారు. ఈపోటీలో విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా పతకాలతోపాటు వేమన శతకం పుస్తకాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు కర్ల కృష్ణవేణి, తెలుగు అధ్యాపకులు స్వర్గం నర్సింహులు, మీసాల సుధాకర్, పర్వీన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు పూర్తి సహకారం అందించిన వేమన ఫౌండేషన్ అనంతపురం వారికి ఆదర్శ పాఠశాల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.




## గ్రామ పంచాయతీ స్థలం కోసం కత్తులతో దాడి

### -ఇద్దరికీ తీవ్ర గాయాలు..ఆసుపత్రికి తరలింపు



**గణపురం, జనవరి 19, ప్రభాతవార్త**
మండలంలోని బుర్రకాయలగూఎంలో గ్రామ పంచాయతీ స్థలం కోసం ఇరు వర్గాలు కత్తులతో దాడి చేసుకున్న సంఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే..బుర్రకాయల గూడెం గ్రామంలో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణం కోసం స్థానిక తహశీల్దార్ సాయిని సతీష్ కుమార్ 10గుంటల స్థలాన్ని కేటాయించారు. ఇట్టి భూమిని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డితో ప్రారంభించేందుకు సిద్ధం అయ్యారు. ఈక్రమంలో గురువారం శిలాఫలకం ఏర్పాటు చేస్తుండగా ఆస్థలం మాది అంటూ ఎంపిటీసీ కాలియా సాగర్, ప్రవీణ్, శ్రీబాబు, కాలియా గోపాల్ అడ్డుకున్నారు. అక్కడే ఉన్న తుమ్మల నాను, తుమ్మల రవీందర్‌పై కత్తులతో దాడి చేశారు. దీంతో వారికి బలమైన గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దాడిలో గాయపడిన ఇద్దరిని 108లో భూపాలపల్లి ఏరియా ఆస్పిటల్‌కి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అభినవ్ తెలిపారు.

## తెలంగాణలో దళితులకు రక్షణ లేదు..

### -కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్

### -నాగర్ కర్నూల్ దళిత గిరిజన దండోరా



**మల్హార్‌రావు, జనవరి 19, ప్రభాతవార్త**
కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దళిత గిరిజనులకు రక్షణ లేకుండా పోయిందని ఎస్సీ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్ అన్నారు. ఈనెల 22న నాగర్ కర్నూలులో జరిగే దళిత గిరిజన ఆత్మగౌరవ దండోరా పోస్టర్‌ను ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మండలకేంద్రమైన తాడిచర్లలో గురువారం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంత్రి రాజ సమ్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య, కుంట సదానందం, రావుల ఆంజనేయులు, ఇందారుపు మొగిలి, ఇందారపు ప్రభాకర్, దుర్గాప్రసాద్, శ్యాం, ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి..

### -ఎంపిపి చింతలపల్లి మల్హార్‌రావు

### -రెండో విడత కంటి వెలుగు శిభిరం ప్రారంభం



**మల్హార్‌రావు, జనవరి 19, ప్రభాతవార్త**
మండలంలోని ఆయా గ్రామాల్లోని అర్హులైన వారందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని ఎంపిపి చింతలపల్లి మల్హార్‌రావు అన్నారు. గురువారం మండలకేంద్రమైన తాడిచర్లలోని పిహెచ్‌సీలో, మండలంలోని రుద్రారం గ్రామంలో కంటి వెలుగు శిభిరాన్ని ఎంపిపి చింతలపల్లి మల్హార్‌రావు, మండల ప్రత్యేకాధఇకారి అవినాష్‌తో కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ నరసింహమూర్తి, వైస్ ఎంపిపి బడితెల స్వరూప-రాజయ్య, ఇంచార్జ్ వైద్యాధికారి రామారావు, డిఓప మౌనిక, సర్పంచ్‌లు సుంకరి సత్యనారాయణ, ధనలక్ష్మి, ఎంపిటీసీ రావుల కల్పన-మొగిలి, ఉపసర్పంచ్ ఇందరాపు చంద్రయ్య, వార్డు సభ్యులు ఆకుల సదానందం, శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు, రేషన్ డీలర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇండ్ల నిర్మాణాలను ఆపాలి

*భూపాలపల్లి, జనవరి 19, ప్రభాతవార్త*

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 12వ వార్డు భాస్కర్‌గడ్డలో అక్రమంగా నిర్మిస్తున్న ఇండ్లను నిలుపుదల చేయాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా అద్యక్షుడు బట్టు కర్ణాకర్ డిమాండ్ చేశారు. గురువారం భూపాలపల్లి ఆర్డీఓ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం కర్ణాకర్ మాట్లాడుతూ భాస్కర్‌గడ్డ సర్వే నెంబర్ 363బై1లో గల ప్రభుత్వ భూమిలో అక్రమంగా కొంత మంది ఎటువంటి అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణ పనులను చేపడుతున్నారని ఆరోపించారు. తక్షణమే విచారణ జరిపి సంబందిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలంను ఆక్రమించి పెద్ద పెద్ద భవనాలను నిర్మించటం జరుగుతుందన్నారు. 2013లో కొంత మంది పేదలకు 80 గజాల చొప్పున రెవిన్యూ అధికారులు పట్టాలు ఇవ్వటం జరిగిందని, కొంత



మంది అట్టి స్థలాల్లో గుడిసెలను వేసుకొని జీవనం సాగిస్తుండగా కొంత మంది కట్టుకునే ఆర్థిక పరిస్థితి లేక భూములను వదిలి వెళ్లటం జరిగిందని అన్నారు. అట్టి స్థలాలలో కొంత మంది అక్రమంగా నిర్మాణలు చేస్తున్న క్రమంలో ఫిర్యాదు చేసినా రెవిన్యూ అధికారులు పట్టించుకోవటం లేదన్నారు. ఇప్పటికైనా స్పందించి నిర్మాణ పనులను నిలుపుదల చేయాలని కర్ణాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టెవాడ సురేష్, అనూప్, రాజు, తిలక్, నవీన్, గోపి, మహేందర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

*భూపాలపల్లి, జనవరి 19, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి మున్సిపాలిటి చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, కమీషనర్ పూజారి అవినాష్ కోరారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని కాసీంపల్లి గ్రామంలోని హనుమాన్ టెంపుల్ వద్ద హెల్త్ సెంటర్‌లో గురువారం కంటివెలుగు కార్యక్రమంను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షను చేసుకోని మందులు లేదా కంటి అద్దాలను ఉచితంగా పొందాలని సూచించారు. కాసీంపల్లి గ్రామ పరిధిలోని 12, 13 వార్డులలో కంటివెలుగు కార్యక్రమంను నిర్వహించటం జరుగుతుందన్నారు. వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పీఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్, 13వ వార్డు కౌన్సిలర్ మంగలపల్లి తిరుపతి, పిల్లలమర్రినారాయణ, వార్డు అద్యక్షులు మేనం రాజేందర్, గండి శ్రీనివాస్, నాయకులు తాటి అశోక్, పోలవేని అశోక్, బ్రహ్మారెడ్డి, బొంతల సతీష్, పులి వేణు, వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గోన్నారు.

# కార్మికుల భాదలు పట్టించుకోని ప్రభుత్వాలు

**రాష్ట్ర కార్యదర్శి**

**పంకెర్ల కుమారస్వామి**

*మామునూర్ ప్రభాతవార్త జనవరి 19:*

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం కనీస సమస్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదని బిఎన్ఆర్‌కెఎస్ రాష్ట్ర కార్యదర్శి పంకెర్ల కుమారస్వామి అన్నారు. హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొంకూరి ఐలయ్య అధ్యక్షతన ఏకశిలా పార్క్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం కనీస సమస్యలను పట్టిచ్చుకోవడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు. కార్మికులు చేతి పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని మూలిగే నక్కపై తాటి పండు



పడినట్లు కార్మికులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరు ఉందని అన్నారు. కార్మికులు దినసరి కూలీ కోసం వరంగల్ ఖాజీపేట నుండి హైద్రాబాద్ కు వెల్లి వస్తారని అలాంటి పుష్‌పుల్ రైలును అరాకొరగా నడిపించడం పై అగ్రహం వ్యక్తం చేశారు. పేదల రైల్లను పక్కన పెట్టి పెద్ద పెద్ద బడాబాబుల కోసం వందే భారత్‌లాంటి రైళ్లను నడిపించడం సరైన పద్దతి కాదని అన్నారు. పేదల రైళ్లను పున ప్రారంబించన పక్షంలో బిఎన్ఆర్‌కెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల ఐలన్న ఆద్వర్యంలో రాష్ట్ర స్థాయిలో ఇతర కార్మిక సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తులన ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని హెచ్చరించారు. అనంతరం శ్రామిక రత్న ఆవార్డు గ్రహీత హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అజీమొద్దీన్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండల జిల్లా ప్రచార కార్యదర్శులు జేరిపోతుల బిక్షపతి, బుర్రరాజేందర్, దేవురుప్పుల బిక్షపతి, రవి, రమేశ్, తదితర కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## అలరించిన బొమ్మల కోలువు

*భూపాలపల్లి, జనవరి 19, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలో సింగరేణి సేవా సమితి లేడీస్ క్లబ్ ఆద్వర్యంలో గురువారం ఇల్లందు క్లబ్ హౌజ్‌లో బొమ్మల కొలువు కార్యక్రమం అలరించింది. ఈ కార్యక్రమంకు సింగరేణి సేవా సమితి భూపాలపల్లి ఏరియా అద్యక్షురాలు బళ్లారి మాదవి శ్రీనివాసరావు అద్యక్షత వహించగా సింగరేణి శాఖ అద్యక్షురాలు పల్లవిచంద్రశేఖర్ ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం లేడీస్ క్లబ్ ఆద్వర్యంలో నిర్వహించిన సాంసృతిక కార్యక్రమాలను హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. అంతేకాకుండా బొమ్మలకొలువు కార్యక్రమం కోసం రకరకాల బొమ్మలను అమర్చిన వైనం ఆశ్చర్యపరచింది. ఈ కార్యక్రమంకు భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు, పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బోడ శ్యాంప్రసాద్, లేడీస్ క్లబ్ సెక్రటరీ వాసవి ప్రసాద్, హైమావతిక్రిష్ణప్రసాద్ పాల్గోన్నారు.



## కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది

**ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**మండల ఎంపిపి తడక రాణి శ్రీకాంత్**

*కమలాపూర్ ప్రభాతవార్త జనవరి 19:*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతాష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపిపి తడక రాణి శ్రీకాంత్ పిలుపు నిచ్చారు. గురువారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమానిక వారు ముఖ్య లతిదిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంతో మానవ శరీరంలో జ్ఞానేంద్రియాలు అతి ముఖ్య మైనవని యావత్తు తెలంగాణ ప్రజానీకం వినియోగించు కోవాలని అన్నారు. మానవ జన్మకు నేత్రాలే ప్రదాన భూమిక పోషిస్థాయని గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ కంటి పరీక్ష చేయించు కోవాలని సూచించారు. పేదల దృష్టి లోపాన్ని నివారించి భవిష్యత్తులో అందుత్వం లేకుండా నివారించాలని అందుకే కంటి వెలుగు కార్యక్రమాన్ని వినిచోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు కళ్యాణి లక్ష్మణరావు, జిల్లా పంచాయితి అధికారి జగధీశ్వర్, మండల మెడికల్ అధికారి హర్షిణి ప్రియ, ఎంపిడివో పల్లవి, తహాశీల్దార్ రాణి, స్థానిక సర్పంచ్ కట్కూరి విజయ దిరుపతి రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పేరాల సంపత్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చరణ్ సింగ్, డా.మౌనిక, డా.శివకుమార్, ఐసిడిఎస్ డైరెక్టర్ రేణుక, వైధ్య సిబ్బంది శోభ, విప్లవ కుమార్, మేరీ విజయ వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదపు అంచుల్లో ప్రజాస్వామ్యం

*కమలాపూర్ ప్రభాతవార్త జనవరి 19:*

దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదపు అంచుల్లో ఉందని సిపిఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. మండలంలో సిఐటియు జిల్ల అధ్యక్షుడు జక్క రాజు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీతీయ వాదంతో హిందూ మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ ప్రజల సంక్షేమాన్ని మరిచిపయారని అన్నారు. ఉన్నత వర్గాలకు కార్పోరేట్ సంస్థలకు పెద్ద పీట వేస్తూ లక్షల కోట్ల రూపాయల రాయితీ ఆవ్వడంతో దేశ సంపద సమారు 40శాతం వరకు సంపద కార్పోరేట్ వర్గాల దగ్గరే ఆగి పోతుందని అన్నారు. ప్రబుత్వం తంగాల సంస్థలను ప్రైవేటీకరణ చేయడంతో పేద ధనిక వర్గాల మధ్య తారా తామ్యం తారా స్థాయికి చేరిపోయిందని అన్నారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేక, కరోన లాంటి విత్కర పరిస్థితులతో అనేక సంస్థలు మూత పడడంతో సామాన్య ప్రజానీకం రోడ్డున పడ్డాయని అన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి నకీర్త ఓదెలు, జిల్లా నాయకులు బాలరాజు, ఈసంపెల్లి శంకర్, చిగురు రవి, ఈసంపెల్లి సమ్మయ్య, జేరిపోతుల శరీష, బొజ్జెల లక్ష్మి, అఖిల తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో సీఐఎస్‌ఎఫ్ కానిస్టేబుల్ మృతి

**నడికూడ,ప్రభాతవార్త:** నడికూడ మండలం పులిగిల్ల,చర్లపల్లి మార్గమద్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సీఐఎస్ఎఫ్ కాన్సిస్టేబుల్ మృతి చెందాడు.స్థానికులు వివరాల ప్రకారం పరకాల డిపోకు చెందిన ఆర్టీసి బస్సు టూవీలర్ డీకొని టూవీలర్‌పై ప్రయాణీస్తున్న సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.మృతుడు కమలాపూర్ మండలం శనిగరం గ్రామానికి చెందిన బండి నరేష్‌గా గుర్తించారు.అతను ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ థర్మల్ పవర్‌స్టేషన్‌లో విదులు నిర్వహిస్తున్నట్టు తెలుస్తున్న సమాచారం..ఈ మేరకు పరకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

<u>*టేకులపల్లి, ప్రభాతవార్త:*</u> తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందత్వాన్ని నిర్మూలించడానికి ప్రవేశపెట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు అభిప్రాయపడ్డారు. గురువారం సులానగర్, ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డు పంచాయతీలలో స్తానిక ప్రజా ప్రతినిధులు, మండల ఉన్నతాధికారుల సమక్షంలో ప్రారంభించారు. ప్రధానంగా ప్రజలలో అంధత్వాన్ని దూరం చేయడానికి ఉద్దేశించిన కార్యక్రమం మండలంలోని 36 పంచాయతీ కేంద్రాలలో రెండు టీములుగా పనిచేస్తూ ఆయా పంచాయతీల పరిధిలోని గ్రామాల్లోని 18 సంవత్సరాలు వయస్సు దాటిన వారందరికీ కంటి పరీక్షలు చేసి వెంటనే కళ్ల అద్దాలు పంపిణీ, అవసరమైన వారికి మందులు పంపిణి చేయడం



జరుగుతందని కంటి పరీక్షల నిర్వహణ కేంద్రము అడ్రస్సు, సమయము తెలియజేస్తూ రెండు రోజుల ముందుగా ప్రతి లబ్ధిదారునికి ఆహ్వానం అందిన లబ్ధిదారుడు ఇచ్చిన సమయం ప్రకారం మాత్రమే కంటి పరీక్షా కేంద్రానికి రావాలని మండల వైద్యాధికారి దినేష్ కోరారు. కంటి వెలుగు స్పెషల్ అధికారి వేల్పుల విజేత కంటి వెలుగు కార్యక్రమం జరుగుతున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్, స్తానిక సర్పంచ్‌లు మాలోత్ సురేందర్‌నాయక్,



అజ్మీర బుజ్జి, ఉండేటి బసవయ్య, చేతుల భద్రయ్య, మౌలానా, రెవెన్యూ అధికారి కె.వి శ్రీనివాసరావు, ఎంపీడీవో డి.బాలరాజు, ఎంపీవో లక్ష్మిగణేష్‌గాంధీ, పంచాయతీ కార్యదర్శులు శ్వేత, పవిత్ర, కంటి వెలుగు వైద్యాధికారులు శ్రావణి, పావని, సనత్‌కుమార్, ఫాతిమా, కమ్యూనిటి హెల్త్ ఆఫిసర్ సీత, పబ్లిక్ హెల్త్ నర్స్ సత్యవతి, సూపర్‌వైజర్లు, దివ్య, సతీష్, వైద్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గిరిజన ఉద్యోగుల కాలమాని ఆవిష్కరణ

<u>*టేకులపల్లి, ప్రభాతవార్త:*</u> సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన సంవత్సర కాలమాని కోయగూడెం పలువురు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణిలో 2013 సంవత్సరం నుండి ఎస్టీ బ్యాక్‌లాగ్ ఖాళీగా ఉన్న 665 పోస్టులను, పిడిఎఫ్ 350 ఉద్యోగాలు భర్తి చేయడం జరిగిందన్నారు. సింగరేణి పరిసన ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజన యువతకు నూతనంగా ఉద్యోగాలు కల్పించడంలో తెలంగాణ రాష్ట్రంలోనే సింగరేణి సంస్థ నెంబర్‌వన్‌గా నిలిచిందన్నారు.



ఉద్యోగాల భర్తికి సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ కమిటి సభ్యులు కూడా ఎనలేని కృషిని చేశారని, సింగరేణి పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనులకు సేవ కార్యక్రమంలో ముందుండాలని అన్నారు. ఈ సందర్భంగా సింగరేణిలో పనిచేస్తున్న గిరిజన ఉద్యోగులకు ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఇల్లందు ఏరియా ఆఫీసర్ ఉండేటి బ్రహ్మాం, బ్రాంచి సెక్రటరి హరిసింగ్, గని మేనేజర్ సౌరబ్ సుమన్, గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేశ్వరావు, వైస్ ప్రసిడెంట్ దశరథ్, రామారావు, జనరల్ షిఫ్ట్ ఇంచార్జి రవి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆశోక్, టీబిజీకెఎస్ చీఫ్ ఆర్గనేజింగ్ సెక్రటరి రాజు, బ్రాంచి సెక్రటరి వెంకటేశ్వర్లు, ఫీట్ సెక్రటరి రాకం ఆశోక్, ఏఐటిసి ఫీట్ సెక్రటరి నజీర్ , కృష్ణ, కెవోసి సెట్రరి రామునాయక్, బాలాజీ, అనిల్, శంకర్, రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెం.22 ప్రకారం వేతనాలు చెల్లించాలి

<u>*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*</u> కాంట్రాక్టు కార్మికులకు జీవో నెం.22 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి దేవరకొండ శంకర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటైన ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో పనిచేస్తున్న పర్మినెంట్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా కాంట్రాక్టు కార్మికులకు సైతం సమానంగా వేతనాలు చెల్లించాలన్నారు. సంస్థ లభాల్లో కీలక భూమిక పోషిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు చాలీ చాలని వేతనాలను అందిస్తూ శ్రమదోపిడికి




గురిచేస్తున్నారని ఫలితంగా ఆర్థికంగా, మానసికంగా కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు వేతనాలు చెల్లించాలని సెప్టెంబడర్‌లో సమ్మె బాటపట్టారని, అంతే కాకుండా సమస్యలతో కూడిన లేఖను ప్రభుత్వానికి, యాజమాన్యానికి పంపించామన్నారు. యాజమాన్యం, ప్రభుత్వం మాత్రం నేటి వరకు కార్మికుల సమస్యలపై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం సరైందికాదన్నారు. జీవో నెం.22 ప్రకారం కార్మికులకు వెంటనే వేతనాలను చెల్లించాలని లేని పక్షంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామన్నారు. కార్మికులు చెమటోడ్చి సంస్థకు లాభాలను గడించిపెడుతుంటే యాజమాన్యం, ప్రభుత్వం మాత్రం కార్మికులను చిన్నచూపు చూస్తుందన్నారు. వెంటనే స్పందించి కార్మికులకు జీవో నెం.22 ప్రకారం వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శి ఎండీ.నజీర్ అహ్మద్, డివిజన్ అధ్యక్షులు మోజేస్, నాయకులు బైరవేని సందానందం, గిగ్గిల్ల కృష్ణ, ఆలెం రాఘవేంద్రరావు, కృష్ణ, రవిశంకర్; సుమన్, కనకతార, ఐలమ్మ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

<u>*కామేపల్లి, జనవరి 19 ప్రభాతవార్త:*</u> ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలను చేయించుకొని ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న మందులను, కంటి అద్దాలను వినియోగించుకోవాలని ఎంపీపీ బానోతు సునీతరాందాస్, జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్, మండల స్పెషల్ ఆఫీసర్ జి.రవిబాబు, ఎంపీడీవో పీవీఎస్‌ఎన్ గుప్తా, ఎంపీవో జీవీఎస్, సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, సొసైటీ చైర్మన్ తీర్దాల చిదంబరరావు, డాక్టర్ నెల్లూరి చందన, మండల ఆరోగ్య విస్తరణ అధికారి బానోత్ దూప్‌సింగ్ కోరారు. కామేపల్లి మండలం ముచ్చర్ల ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రంలో 2వ, విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం లాంఛనంగా ప్రారంభించారు. నేత్ర వైద్య సహాయకురాలు సంపూర్ణ, పల్లె దవాఖాన వైద్యులు షేక్ ఉస్మాన్, వైద్య సిబ్బంది కంటి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి వైద్యుల సూచన మేరకు కంటి అద్దాలను కూడా అందజేశారు. స్వయంగా కంటి పరీక్షలను చేయించుకొని శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ...అన్ని ఇంద్రియాల్లో నయనం ప్రధానమైనవన్నారు. కంటి పరీక్షలు చేయించుకొని అంధత్వం భారీ నుంచి ప్రజలు రక్షణ పొందాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంధత్వాన్ని తరిమెద్దాం..అందరికీ వెలుగులు అందిద్దామని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, ఏఎన్‌ఎం లు చంద్రిక, ప్రమీలరాణి, ఎస్.రమాదేవి, హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాసరావు, జి.తిరుమలయ్య, ఆశా కార్యకర్తలు, మూడు మహేందర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం.పార్వతి, కోల్లా వెంకటేశ్వర్లు, జాన్ ఎబీనేజర్, డి.ప్రభుదాస్, ప్రముఖ సామాజికవేత్త చిలుముల రమేష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండల పరిధిలోని బర్లగూడెం గ్రామంలో కూడా కంటి వెలుగు శిబిరం నిర్వహించారు. శిబిరంలో పాల్గొన్న వారికి పరీక్షలు చేసి కళ్ళజోళ్ళని అందజేశారు.

## తారాసింగ్ మృతికి ఘననివాళి



<u>*టేకులపల్లి, ప్రభాతవార్త:*</u> ఇటీవల టేకులపల్లి మండలంలోని చింతలంక గ్రామంలో ఎస్జీటిగా పనిచేస్తున్న లావుడ్యా తారాసింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి యుటిఎఫ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఆనంతరం ఆ సంఘం ఆధ్వర్యంలో సంతాప సభ మండల అధ్యక్షురాలు మంగతాయ అధ్యక్షతన జరిగిన సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు మాట్లాడారు. పుట్టిన వారు ప్రతి ఒక్కరు మరణించక తప్పదని కాక పోతే సమయం కాలము తేడా అన్నారు. సంఘ సభ్యుడుగా తారాసింగ్ అనేక సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కిషోర్‌సింగ్, వరలక్ష్మి, హతిరాం, తావుర్యా, మండల శాఖ నరిసింహారావు, మంగతాయి, బాలునాయక్, రాంచందర్, కృష్ణ, జానకి, మాన్సింగ్ , కె.వి తదితరులు పాల్గొన్నారు.

## భాషా పండితులకు పదోన్నతులు ఇవ్వాలి

<u>*టేకులపల్లి, ప్రభాతవార్త:*</u> భాషా పండిట్, పీఈటిలకు పదోతన్నతులు ఇవ్వాలని రాష్ట్రీయ ఉపాధ్యా పండిత పరిషత్ జిల్లా ఉపాధ్యాక్షులు లావుడ్యా రవికుమార్ చౌహన్ గురువారం అన్నారు. భాషా పండితులు, పీఈటీలకు దశాబ్ధాల నుండి పదోతన్నతులకు నోచుకోవడం లేదని, 2017లో ప్రపంచ తెలుగు మహాసభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భాషా పండిట్ల 8630 పోస్టులను అప్‌గ్రేడ్ చేయుటకు హమి ఇచ్చారని కానీ ఇప్పటికి సవంత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు అప్‌గ్రేడ్ కాలేదని అన్నారు. 2009, 2015లో విద్యాశాఖలో పదోన్నతులు కల్పించారు. కానీ భాషా పండితులకు నిరాశను మిగిల్చారని ఏదో ఒక అడ్డంకులతో కోర్టు కేసు వేసి భాషా పండిట్లకు పదోన్నతులు లేకుండా చేశారని అన్నారు. రేపు జరగబోయే పదోన్నతుల్లో భాషా పండితుల 960 ఖాళీలు ఉన్న పోస్లును పదోన్నతులు చేపడతామని విద్యాశాఖ ప్రకటించిందని అన్నారు. భాషా పండిట్లు, పీఈటిల కోర్టు కేసును ఖాళి చేయించి రాబోయే పదోన్నతుల షెడ్యుల్లో పండిట్లు పీ ఈటిల షెడ్యూల్‌ని విడుదల చేయాలని కోరారు. ఏజెన్సీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఏ హెచ్ ఆర్‌ఏ , ఎస్‌సిఏల జీవోలను వెంటనే విడుదల చేసి వాటి బకాయిలను మంజూరు చేయాలని విద్యావ్యవస్థలో ఉన్న అపరిస్కృత సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. కార్యక్రమంలో భాషా పండిట్లు భద్రునాయక్, శ్రీనివాసరావు, మోహన్, హుస్సేన్ ,రవి తదితరులు పాల్గొన్నారు.

## దర్గాలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు

<u>*టేకులపల్లి, ప్రభాతవార్త:*</u>



మండలంలోని మూడు రోజుల పాటు జరిగే దర్గా ఉర్సు షరిఫ్ ఉత్సవాల కార్యక్రమం లో ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ దంపతులు ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉర్సు ఉత్సవాల కమిటి సభ్యులను మూడు రోజుల ప్రత్యేక విశిష్టతలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జానీ, షకిల్, ఆశిల్, కాజా, తాజు, స్వామి, శ్రీనుస్వామి తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు లేగదూడెల పంపిణీ : మహేష్ ఆగర్వాల్

నర్సింహులపేట, జనవరి 19, ప్రభాతవార్త



నిరుపేదలకు లేగదూడెలను పంపిణీ చేస్తూ రైతులకు అండగా నిలుస్తున్నట్లు తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ ఆగర్వాల్ అన్నారు. గురువారం మండలానికి చెందిన శివపార్వతి గోశాల ఆధ్వర్యంలో మండలంలోని రూప్లా తండా గ్రామపంచాయతీ శివారు మద్దు తండాకు చెందిన పదిమంది రైతులకు ఇరువై లేగదూడలను ఉచితంగా ఆగర్వాల్ చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....రైతులు లేగదూడలను పెంపంకం చేసుకోవడం వలన రసాయన ఎరువుల వాడకం తగ్గి, సేంద్రీయ ఎరువుల వాడకం చేసుకోవచ్చునన్నారు. దీనితో కలుషితం లేని పంటలను రైతులు పండించి పలువురికి కలుషితం లేని ఆహార పదార్దాలను అందచేయాలన్నదే తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మిలక్ష్మన్, తెలంగాణ గోశాల రాష్ట్ర అధ్యక్షులు గాడిపెల్లి రాజేశ్వర్‌రావు, రైతులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమలాకర్, గోశాల ప్రతినిధులు సుధాకర్ నాయక్, గ్రామరైతులు తదితరులు పాల్గొన్నారు.

## తహాశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన

నర్సింహులపేట, జనవరి 19, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం ముందు ఐకేపి సెంటర్ ద్వార రైతుల నుండి వరిధాన్యం కొనుగోలు చేసి నెలలు గడుస్తున్నప్పటికి తమకు సంబందిత డబ్బులు రాలేదని నిరసిస్తూ రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ....కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులు పండించిన దాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయడంతోపాటు 24గంటల్లో రైతుల ఎకౌంట్లలలో సంబందిత డబ్బులు వేస్తామని మాటల్లోచెప్పడం తప్ప ఆచరణలో సాద్యం కావడం లేదన్నారు.తక్షణమే రైతులకు రావల్సిన డబ్బులు ఇప్పటికే వెంటనే వారివారి ఖాతాల్లో జమచేయాలని లేనిపక్షంలో రైతు పోరాటాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు రఘుపతి, ఉపేందర్, వీరన్న, వెంకట్రాం నర్సయ్య, శంకర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తిరుమలగిరి సాగర్, జనవరి 19, ప్రభాతవార్త:

కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భగవాన్‌నాయక్ అన్నారు. గురువారం తిరుమలగిరి మండలంలోని శీతలతండా గ్రామంలో కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు, కళ్ల అద్దాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అయన సూచించారు. రెండో విడత కంటి వెలుగును చక్కగా నిర్వహించేందుకు వైద్యాధికారులు, సూపర్ వైజర్లు, డేటా ఎంట్రీ అపరేటర్లు, ఏఎన్ఎంలు, అశా కార్యకర్తలకు ట్రైనింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## సిసి రోడ్లకు అధిక ప్రాధాన్యత

డిండి, జనవరి 19 ప్రభాతవార్త



డిండి పట్టణంలో అంతర్గతరోడ్ల నిర్మాణానికి(సి సి రోడ్లు )అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు డిండి గ్రామ సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న అన్నారు. పట్టణంలోని 10,13వ వార్డ్‌లలో 15లక్షలతో ఎమ్మెల్యే గారి నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణపనులను ప్రారంబించారు. డిండి పట్టణాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా మారుస్తానన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రబుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిండి మత్స్య శాఖ చైర్మన్ మేకల కాశన్న,డిండి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గిరామోని శ్రీనివాస్, డిండి మండల పార్టీ ఉపాధ్యక్షులు బాధమోని శ్రీనివాస్ గౌడ్, డిండి మండల పార్టీ సహాయ కార్యదర్శి బలముల తిరుపతయ్య, డిండి మండల బిఆర్ఎస్ మైనారిటీ అధ్యక్షులు ఎం.ఏ.కలీం, డిండి మండల బిఆర్ఎస్వి అధ్యక్షులు గుర్రం సురేష్, వార్డ్ మెంబర్లు ఎం.డి.నిరంజన్, గడ్డమిది సాయి, భూషిపాక బాలయ్య బిఆర్ఎస్ నాయకులు పొలం ఈశ్వర్, వంగాల శేఖర్ రెడ్డి, నూకం సాయి, చింతపల్లి నరేష్, కటికర్ల కరుణాకర్,మేకల శివ పాల్గొన్నారు.

## ఓపెన్ ఐస్ సొసైటి ఆధ్వర్యంలో పేద కుటుంబానికి చేయూత

హుజూర్‌నగర్ జనవరి 19 ప్రభాతవార్త



మున్సిపాల్టీపరిధిలోని గోవిందపురంకు చెందిన చింతమళ్ల నారమ్మ ఇటీవల కాలంలో మృతి చెందటంతో వారి కుటుంబానికి ఓపెన్ ఐస్ సొసైటి తరపున 50 కేజీల బియ్యంను అందజేయడం జరిగింది. గోవిందపురం గ్రామానికి చెందిన సందీప్, రాంశెట్టి శ్రీనివాస్‌లు నారమ్మ కుటుంబానికి చేయూతనివ్వాలని ఒపెన్ ఐస్ సొసైటిని ఆశ్రయిచండంతో వెంటనే స్పందించి సొసైటి సభ్యులు సులువ శ్రీను, రవీందర్, చందు, లక్ష్మణ్, శివ, రమేష్, సందీప్‌లు కలిసి అందించారు.

## వలస కార్మికుల పిల్లలకు విద్యబోధించాలి

### -ఎంఓ రాంచందర్‌నాయక్

కట్టంగూర్, జనవరి 19 ప్రభాతవార్త



ఇటుకబట్టీలలో పనిచేస్తున్న వలస కార్మికుల పిల్లలకు ప్రత్యేకంగా ఒక విద్యావాలంటీర్‌ను నియమించి వారికి విద్యాబోధనను అందించాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి రాంచందర్‌నాయక్ పేర్కొన్నారు. గురువారం ఆయన రాంనగర్‌లోని వర్క్‌సైడ్ స్కూల్‌ను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇటుక బట్టీలలో పనిచేస్తున్న వలస కార్మికుల పిల్లలకు విద్యాబోధన అందించాలని, చిన్నపిల్లల చేత పనిచేయించడం ఎంతో నేరమన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట సిఆర్‌పిలు అంబర్ల సత్యనారాయణ, పోలగోని రవికుమార్, పోలగోని లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.




## అనాథ శవానికి పోలీసుల అంత్యక్రియలు

కట్టంగూర్, జనవరి 19 ప్రభాతవార్త

తెలిసినవారికి సాయం చేయడం మంచితనం..తెలియని వారికి సాయం చేయడం మానవత్వం.. మరి మరణించినది ఎవరైనా మనవాళ్లే అనుకొని అంతిమ సంస్కారం ఆత్మీయంగా చేయడం కచ్చితంగా కరుణా తత్వం. అలాంటి కరుణనే చూపించి దేహం విడిచిన జీవిని అక్కున చేర్చుకుని ఆ అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు కట్టంగూర్ పోలీసులు, నకిరేకల్ మున్సిపాలిటీ సిబ్బంది. వివరాల్లోకి వెళితే కట్టంగూర్ పోలీసులు అందించిన వివరాల ప్రకారం కామారెడ్డి పట్టణం షబ్బీరాబ్ వీధికి చెందిన రాకేష్ (28) ఈ నెల నెల 18న తన స్నేహితుడైన వలిశెట్టి సాయిసందీప్తో కలిసి ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ నుండి విజయవాడకు బయల్దేరారు. కట్టంగూర్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో రాకేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం నకిరేకల్ ప్రబుత్వం దవాఖానకు తరలించారు. మృతుడికి కుటుంబ సబ్యులు, బంధువులు లేకపోవడంతో మూడు రోజులుగా మార్చురీ గదిలో ఉంచారు. గురువారం కట్టంగూర్ ఎస్ఐ దాచేపల్లి విజయకుమార్ ఆదేశాలమేరకు గురువారం కట్టంగూర్ పోలీసులు నకిరేకల్ మున్సిపాలిటీ సిబ్బంది సహకారంతో నకిరేకల్ స్మశాన వాటికలో అంతక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

డిండి, జనవరి 19 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయం భవనం వద్ద ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం రోజున ఎంపీపీ మాధవరం సునీత జనార్ధన్‌రావు ఆధ్వర్యంలో ప్రారంభించారు సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కంటి సంబంధ వ్యాధులు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల వ్యాప్తంగా సుమారు వంద రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేస్తామని, అవసరమైన వారికి కంటి అద్దాలను ఇవ్వడంతోపాటు శస్త్ర చికిత్సలకు రిఫర్ చేస్తారని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, ఎంపీటీసీలు ఏటి రాధిక కృష్ణ, బుషిపాక వెంకటయ్య, ఎస్సై సురేష్, ఏడిప బీరప్ప, ఎంపీడీవో గిరిబాబు, ఇన్చార్జి ఎంపిఓ శ్రావణ్ కుమార్, మండల వైద్యాధికారి శైలి, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నారమ్మ కుటుంబానికి ఆర్ధిక సహాయం

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 19 ప్రభాతవార్త

పట్టణంలోని గోవిందపురం 8వ వార్డుకు చెందిన చింతమళ్ల నారమ్మ



ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. గురువారం నారమ్మ కుటుంబానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వార్డు కౌన్సిలర్ చిలకబత్తిని సౌజన్యలుకలిరూ.8 వేలు ఆర్ధిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిలకబత్తిని ధనుంజయ్, పాలడుగు నాగరాజు,బండి భాస్కర్, ఆసోదు శ్రీను, దార్ల వెంకటేశ్వర్లు, చుట్టుగుళ్ల నాగయ్య, ఉండేటి బెనర్జీ, బాపనపల్లి వేణు,పి.వెంకటేశ్వర్లు, చెన్నకేశవులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 88 మందికి కంటి అద్దాలు పంపిణి

### ఏజెన్సీలో కంటివెలుగు ప్రారంభం

గూడూరు, జనవరి 19, ప్రభాతవార్త

వ ం ం డ ల ం ల ో ని అయోధ్యా వ్యపురం, తీగలవేణి పిహెచ్‌సిల పరిధిలో గురువారం రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా గూడూ రులో ఏర్పాటు చేసిన శిబిరాన్ని డిటిడిఓ ఎర్రయ్య, ఎంపిపి సు జాత, సర్పంచ్ రమేష్‌నాయక్‌లు లాంఛనంగా ప్రారంభించగా తొలిరోజు 165 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 51 మందికి కంటి అద్దాలు పంపిణి చేసినట్లు హెచ్ఇఓ లోక్యానాయక్ తెలిపారు. అదే విధంగా చక్రుతండాలో నిర్వ హించిన శిబిరంలో 105గురికి కంటి పరీక్షలు నిర్వహించి 16 మందికి కంటి అద్దాలు అంద జేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా తీగలవేణి పిహెచ్‌సి పరిధిలో నిర్వహించిన కంటి వెలుగు శిబిరంలో 71 మందికి పరీక్షలు జరిపి 21 మందికి కంటి అద్దాలు పంపిణి చేసినట్లు తెలిపారు. శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయలక్ష్మి, పిహెచ్‌సి వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



**గంగారంలో.....**

మ ండలంలోని కామారం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు, ఈసం రమసురేష్‌లు గురువారం ప్రారంబి ంచారు. పిహెచ్‌సి పరిధిలోని ప్రజలు ఈ శిబిరాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పులి వెంకటేశ్వర్లు, ప్రత్యేకాది కారి బాలరాజు, సర్పంచ్‌కాంతారావు, సిబ్బంది పాల్గొన్నారు.




### ఎల్‌హెచ్‌పిఎస్ అధ్యక్షుడిగా చందు

గూడూరు, జనవరి 19, ప్రభాతవార్త



లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పిఎస్) మండల అధ్యక్షుడిగా మండలంలోని ఏపూరు గ్రామానికి చెందిన బానోతు చందులాల్‌నాయక్ ఎన్నికయ్యారు. ఈమేరు ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోతు హరినాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమానాయక్‌లు గురువారం నియామకపత్రం అందజేసారు. ఏజెన్సీలోని గూడూరు మండలం లో పోడు భూమలు సమస్యలపై, గిరిజన చట్టాల సక్రమ అమలుకై కృషి చేయాలని కోరారు. కాగా తనకు ఈ పదవి అప్పగించడం పట్ల చందులాల్ కృతజ్ఞతలు తెలిపారు.

# గాజులగట్టు తాత్కాలిక సర్పంచ్‌గా అరుణ

### సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

గూడూరు, జనవరి 19, ప్రభాతవార్త

మండలంలోని గాజులగట్టు గ్రామపంచాయతి తాత్కాలిక సర్పంచ్‌గా 7వ వార్డు సభ్యురాలు సంగెపు అరుణను ఎన్నుకున్నారు. అదే విధంగా జాయింట్ చెక్‌పవర్ కొరకు మరో వార్డు సభ్యురాలు జనగం కోమలను ఎన్నుకున్నారు. ఈ గ్రామ సర్పంచ్ పడిగె వసంతను సస్పెండ్ చేస్తూ గత నెల జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసారు. అదేవిధంగా ఉపసర్పంచ్ ఎలికట్టె వెంకన్న జాయింట్ చెక్ పవర్‌ను కూడా రద్దు చేసారు. ఈ క్రమంలో తాత్కాలిక సర్పంచ్ ఎన్నిక, జాయింట్ చెక్‌పవర్ కేటాయింపు కొరకు గత నెలలోనే ప్రత్యేక సమావేశం ఏర్పాటు



చేసినప్పటికీ ఈ వ్యవహారం వివాదాస్పదం కావడంతో వాయిదా వేసారు. ఆ తరా్వత గ్రామంలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల అనంతరం గురువారం తిరిగి ఈ ఎన్నిక కొరకు పంచాయతి కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏడుగురు వార్డు సభ్యులు హాజరు కాగా వారు తాత్కాలిక సర్పంచ్‌గా 7వ వార్డు సభ్యురాలు సంగెపు అరుణను, జాయింట్ చెక్‌పవర్ కొరకు 1వ వార్డు సభ్యురాలు జనగం కోమలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పంచాయతి కార్యదర్శి సత్తయ్య తెలిపారు. ఇదిలా ఉండగా తాత్కాలిక సర్పంచ్ ఎని్నకపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్‌నాయకులు మహిళా వార్డు సభ్యులను ఇద్దరిని అదేరోజు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామి, గ్రామ ఉపసర్పంచ్ ఎలికట్టె వెంకన్నతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### తుడుందెబ్బ బహిరంగసభ పోస్టర్ల ఆవిష్కరణ



గంగారం, జనవరి 19, ప్రభాతవార్త

ఆదివాసీ సింహగర్జన బహిరంగ సభకు ఏజెన్సీ మండలాల నుండి ఆదివాసీలు పెద్దెత్తున తరలిరావాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ కోరారు. ఈమేరకు గురువారం గంగారం మండల కేంద్రంలో సింహగర్జన బహిరంగ సభ వాల్‌పోస్టర్లను తుడుందెబ్బ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముడిగ రాంచందర్, సువర్ణపాక సమ్మయ్య, రమేష్, లక్ష్మినర్సు, మహేష్, అనసూర్య, రమ, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల మనోభావాలను దెబ్బ తీస్తే సహించేది లేదు



కొత్తగూడ జనవరి 19 ప్రభాతవార్త

ఆదివాసీల మనోభావాలను దెబ్బ తీస్తే గిరిజనేతర రాజకీయ నాయకులను ఏజెన్సీ నుండి వెళ్లగొడ తామని తుడుందెబ్బ హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలూరి రాజు అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలోని జీపీ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీల మనోభావాలను కించ పరిచే విధంగా ఆదివాసీ ప్రజా ప్రతినిధుల అక్రమ చొరబాటు దారులైన రాజకీయ గిరిజనేతర వలస వాదులైన బిఆర్ఎస్ పార్టీ నాయకులుగా కొనసాగుతున్న దేశిడి శ్రీనివాస రెడ్డి, కొమ్మణబోయిన వేణులు కొత్తగూడ మండలంలోని కోనాపురం, ఎంచగూడెం, ఓటాయి, గుండం తిమ్మాపురం పంచాయితీలను ములుగు జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేయబోయే మల్లంపల్లి మండలంకు బదిలీ చేయడం కోసం ఆదివాసీ సర్పంచులు గ్రామ సభ తీర్మాణం చేసి ఇవ్వాలని మేము అధికార పార్టీ నాయకులం చెప్పినట్లు చేయాలని హుకుం జారీ చేస్తూ బలవంతం చేయడం సిగ్గుచేటని వీరి విధానంను ప్రతీ గూడెం ఆదివాసీ ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించాలని తుడుం దెబ్బ పిలుపునిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దబోయిన విక్రమ్, భూర్క సాగర్, గుంట బుచ్చిరాములు, బండ సత్యనారాయణ, వజ్జ కార్తిక్, కుంజ నర్సింగారావు. జీవన్ పాల్గొన్నారు.

### గొర్రెల పంపిణి వెంటనే చేపట్టాలి




కేసముద్రం, జనవరి 19, ప్రభాతవార్త

రాష్ట్రంలో రెండవ విడత గొర్రెల పంపణి కార్యక్రమం వెంటనే చేపట్టాలని ఎఐసిటియు జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న డిమాండ్ చేసారు. కేసముద్రం అంబేడ్కర్ సెంటర్‌లో గొల్ల కురుమ ఐక్య పోరాట కమిటి ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్లకార్డులను ప్రదర్శించారు. ప్రతి గ్రామంలో గొర్రెలు మేపుకోవడానికి పదెకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని, చెరువుకట్టలపై, చెరువు శిఖంలో, ఎస్సారెస్పీ కాలువల వెంబడి ఉన్న తుమ్మ, వేపచెట్లపై గొల్లకురుమలకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేసారు. గొర్రెలకు చేసే బీమా ప్రీమియంను ప్రభుత్వమే భరించాలన్నారు. వీటిని అమలు చేయని తీరుకు దశలవారీ ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటి అధ్యక్ష కార్యదరు ్శలు ముదిగిరి కుమారస్వామి, గోసుల నాగయ్య, పయ్యావుల వెంకన్న, నరముల యాకయ్య, కోసని వీరయ్య, కొత్త కరుణాకర్, సుంకరబోయిన నరసింహస్వామి, బయ్య కుమార్ పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలి



గంగారం, జనవరి 19, ప్రభాతవార్త

ఆరుగాలం కష్టపడుతూ చెమటోడ్చి పెద్దపెద్ద చదువులు చదివిస్తున్న తల్లిదం డ్రుల ఆశలను విద్యార్థులు కష్టపడి చదివి నెరవేర్చాలని కెయు ప్రొఫెసర్ ఈసం నారాయణ అన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తూ ఇటీవలే పూర్తి స్థాయి ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందిన నారాయణ గురువారం గంగారం మండలంలోని తన స్వ గ్రామమైన మడగూడకు వచ్చిన సందర్భంగా ఆయనను ఇక్కడి ఆదివాసీ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమపై ఉంచుకున్న నమ్మకాన్ని వమ్ముచేయ వద్దన్నారు. ప్రతిఒక్కరు ఉన్నత విద్యావంతులై మంచి స్థానంలో నిలవాలన్న సంకల్పంతో తమ చదువులను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు మొల్కం లక్ష్మినర్సు, ముడిగె రాంచందర్, ఆనందరావు, సమ్మయ్య, వెంకన్న, రమేష్, మహేందర్, సర్పంచ్‌లు ఇర్ప సూరయ్య, గొగ్గెల్ల సుగుణలక్ష్మయ్య, ఓర్సు సూరయ్య, చంచ మహేష్, మొల్కం రాకేష్

# నిరుపేదలకు వరం లాంటిది కంటివెలుగు

## కంటివెలుగు వినియోగించుకోవాలి – రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖమంత్రి దయాకర్‌రావు

**పాలకుర్తి, జనవరి19 ప్రభాతవార్త :** సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమం నిరుపేదలకు వరం లాంటిదని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని గురువారం మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయ మాట్లాడుతూ పేదలకు ఏది అవసరమో దానిపై సీఎం కేసీఆర్ దృష్టిపెడతారని, కంటిసమస్యలతో నేడు ఎన్నోబాధలుపడుతున్న నిరుపేదలకు కంటివెలుగు కార్యక్రమం ద్వారా మెరుగైన వైద్యం అందించాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యం అన్నారు. కంటివెలుగు శిబిరంలో మంచి పరికరాలు ఉన్నాయని, కంటిసమస్యతో బాధపడుతున్న వారికి వైద్యులు పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను ఉచితంగా అందచేస్తారని, ఒకవేళ అందుబాటులో లేని కంటి అద్దాలు ఆర్డరుపై కేవలం పదిరోజుల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. నేడు చిన్నపిల్లల దగ్గరనుంచి కంటి సమస్యలు వస్తున్నాయని రాష్ట్రంలో ఏ ఒక్కరూ కంటిసమస్యలతో బాధపడవద్దని సీఎం కేసీఆర్ ఆశయం అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, కేసీఆర్ కిట్ ద్వారా పేదల కష్టాలను తీరుస్తున్న మహానుభావుడని కొనియాడారు. పాలకుర్తిని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు చెపానపరు. పాలకుర్తి బమ్మెర, వల్మిడి గ్రామాలను టూరిజం హబ్‌గా తయారు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్లనాగిరెడ్డి, డీసీపీ సీతారాం, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, సర్పంచ్ వి.యాకాంతరావు, వైద్యసిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలో కంటివెలుగు రెండవ విడత

## పాల్గొన్న కలెక్టర్, ఎంఎల్ఏ

### జిల్లా వ్యాప్తంగా కంటి పరీక్షల నిర్వహణ

**భూపాలపల్లి, జనవరి 19, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు రెండవ విడత కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎటువంటి లోపాలు లేకుండా పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. జిల్లాలోని పట్టణ ప్రాంతంలో మూడు బృందాలు, గ్రామీణ ప్రాంతాల్లో 22 బృందాలు 100 పనిదినాలలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందన్నారు. జిల్లాలో కంటి వెలుగు నిర్వహణ కోసం అవసరమైన పరికరాలు, వైద్య బృందాలు సిబ్బంది అందుబాటులో ఉంచామని, జిల్లాలో రూపొందించిన షెడ్యూల్ ప్రకారం ప్రతి ఇంటికి వారి గ్రామాల్లో లేదా వార్డుల్లో కంటివెలుగు శిబిరం నిర్వహించే తేది వివరాలు ఇప్పటికే ప్రకటించగా, కంటివెలుగు శిబిరాలు వచ్చే 5 నెలల పాటు ప్రతి రోజు క్యాంపు వద్దకు జనం వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశామని వెల్లడించారు. కంటివెలుగు శిబిరాలకు వచ్చే ప్రజలు డాటా ఎంట్రీ నమోదు చేసేందుకు వీలుగా తప్పనిసరిగా ఆధార్‌కార్డును తెచ్చుకునేలా అవగాహన కల్పించాలని, ప్రజలకు అవసరమైన త్రాగునీరు, కుర్చీలు, టెంట్‌లు వేయాలని, వైద్య బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలోని 241 గ్రామ పంచాయతీలలో 18 ఏళ్ల దాటిన 3,17,475 మంది జనాబా ఉండగా 25 వైద్య బృందాల సహయంతో పరీక్షల నిర్వహణ అనంతరం పంపిణీ చేసేందుకు 12,393 కంటి అద్దాలను తీసుకువచ్చినట్లు వెల్లడించారు. వారంలో ఐదు రోజుల పాటు పరీక్షలు నిర్వహించేందుకు వీలుగా వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాట్లు చేసింది. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని కాసీంపల్లిలో గురువారం కంటివెలుగు కార్యక్రమంను మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, కమీషనర్ పూజారి అవినాష్‌లు ప్రారంభించారు. అదే విధంగా 10వ వార్డులో కౌన్సిలర్ బద్ది సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కంటివెలుగు శిబిరంను చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూతో కలసి పరిశీలించగా సిడిపివో హేమలత, టిఆర్ఎస్ నాయకులు పిల్లి వేణు, సంకటి మొగిలి, హరిగోపాలరావు, బొంపల్లి సంపత్‌రావు, నానవేని విష్ణు, ఏఎన్ఎం స్వాతి పాల్గొన్నారు.





# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్



**ములుగు, జనవరి 19, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో దశ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య కోరారు. ములుగు జిల్లా కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కంటి వెలుగు శిబిరంలో ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొన్న వైద్య బృందాన్ని పరీక్ష మిషన్లు, కంటి అద్దాలు, నమోదు ప్రక్రియ ట్యాబులు వాటి వివరాలను తెలుసుకున్నారు. కలెక్టర్ స్వయంగా శిబిరంలో నేత్ర పరీక్ష చేయించుకున్నారు. సమావేశంలో మాట్లాడుతూ రెండవ విడత లో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించేలా 20 టీంలుగా కార్యక్రమాన్ని రూపొందించుకోవడం జరిగిందని పేర్కొన్నారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఇప్పటికే 17 వేల 8 వందల 63 కు పైగా అద్దాలను తెప్పించడం జరిగిందని తెలిపారు. 18 సంవత్సరాలు పైబడిన వారందరు రెండవ విడత కార్యక్రమంలో పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య, డిపిఒ వెంకయ్య, ములుగు సర్పంచ్ బండారి నిర్మల, ఎంపీఓ మహేందర్, డాక్టర్లు ప్రవీణ్, పూర్ణచందర్, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, వైద్య సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా కంటివెలుగుకు 3515మంది కంటిపరీక్షలకు హాజరు

## – జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ దిశ కంటి వెలుగుల కార్యక్రమాన్ని గురువారం జిల్లాలోని 26క్యాంపులలో 3515మంది కంటి పరీక్షలకు హాజరైనట్లు, వారికి వైద్యపరీక్షలు నిర్వహించి రీడింగ్ గ్లాసెలు 720 ఇచ్చినట్లు అధిక సైట్ ఉన్న 843oదికి గ్లాస్‌లు ఆర్డర్ ఇచ్చామని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలియచేశారు. గురువారం నిర్వహించిన కంటివెలుగుల క్యాంపులలో ప్రజలు ఉత్సాహంగా పరీక్షలకోసం వచ్చారని వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కంటి వెలుగుల ప్రత్యేక అధికారులు నిరంతరం క్యాంపులను పర్యవేక్షిస్తూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూస్తున్నట్లు తెలిపారు. మరింత ప్రచారం కోసం క్షేత్రస్థాయిలో ఆశ వర్కర్లు అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామపంచాయతీ కార్యదర్శి ఇతర ప్రభుత్వ ఉద్యోగులు పూర్తిస్థాయిలో సమాచారం అందించి ప్రజలు క్యాంపులను సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేశామని, క్యాంపులలో 26కంటి వెలుగు క్యాంపులలో ఏవి మిషన్స్, గ్లాస్‌లు, మందుల సామాగ్రి అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ టి.రాజయ్య, ఇతర ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు పంపి వారిచే క్యాంపుల ప్రారంభోత్సవాలు చేసినట్లు తెలిపారు. గురువారం జరిగిన కంటివెలుగు శిబిరాలలో ఎలాంటి ఇబ్బందులు చోటుచేసుకోకుండా సజావుగా జరిగినట్లు కలెక్టర్ తెలిపారు.

# మైక్రో బయాలజి విభాగంలో జ్యోతికి డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 19 ప్రభాతవార్త :**



కేయూ మైక్రోబయాలజీ విభాగ పరిశోధకురాలు చిట్టంపల్లి జ్యోతికి విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ చిట్టంపల్లి జ్యోతి "బయో కాంక్రీట్: డెవలప్మెంట్ ఆఫ్ సెల్ఫ్ హీలింగ్ కాంక్రీట్ యుసింగ్ డిఫరెంట్ ఎక్స్‌ట్రెంఫోలిక్ బ్యాక్టీరియల్ స్పైన్స్" అనే అంశంపై విభాగ ఆచార్యులు డాక్టర్ పి.వెంకటయ్య పరనయవేక్షణలో పూర్తిచేశారు. ఎర్రగొల్లపహాడ్ గ్రామం జనగామ జిల్లాకు చెందిన డాక్టర్ చిట్టంపల్లి జ్యోతిని పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, డాక్టర్ కొమురయ్య టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, విద్యార్థులు అభినందించారు.

# మంజులక్కకు కరోన వారియర్స్ బెస్ట్ ఆవార్డ్

**భీమదేవరపల్లి ప్రభాతవార్త జనవరి 19:**



హుస్నాబాద్ నియోజక వర్గ సామాజిక సేవకు రాలైన మంజులక్కకు కరోన వారియర్స్ బెస్ట్ ఆవార్డ్ హైదరాబాద్ గచ్చిబౌళి ప్రైవేట్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ప్రముఖ బాలీవుడ్ సినీనటుడు సోనూ సూద్ పాల్గొని ఆయన చేతుల మీదుగా అందించాడు. ఈ సంద ర్భంగా మంజులక్క మాట్లాడుతూ కరోన విపత్కర పరిస్థితిలో హుస్నాబాద్ నియోజక వర్గ ప్రజలకు చేసిన సేవలకు దక్కిన గౌరవం అన్నారు. కరోన లాంటి పరిస్థితులు భవిష్యత్తులో రావద్దని అన్ని వర్గాల ప్రజలను ఎక్కువ తక్కువ తేడా లేకుండా ప్రతి ఒక్కరిని అతులా కుతులాం చేసిందని గుర్తు చేశారు. ఇలాంటి గుర్తింపు వచ్చే అవార్డులు సోనూసూద్ లాంటి నటుడు సామాజిక వేత్తలాంటి మహానీయుని చేతుల మీదుగా తీసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.